తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
శనివారం
15 ఆగష్టు 2026
పేజీలు : 8




# అభివృద్ధే లక్ష్యంగా తుమ్మల ప్రయాణం

❑అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా నిత్యం కృషి
❑అర్బన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో, ఆగస్టు 14, (జనంసాక్షి):** ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముందుకు సాగుతున్నారని అర్బన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి అన్నారు. శుక్రవారం ఖమ్మంలోని మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత రెండున్నరేళ్లలో ఖమ్మం నగర అభివృద్ధిపై మంత్రి తుమ్మల ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. నగరాన్ని హైదరాబాద్‌కు దీటుగా అభివృద్ధి చేసే దిశగా అనేక కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. కేబుల్ వంతెన, వెలుగుమట్ల ఉద్యానవనం అభివృద్ధి, ఆసియా ఖండం లోనే రెండో అతిపెద్ద శీతల వ్యవసాయ మార్కెట్ నిర్మాణం వంటి అనేక పనులు చేపట్టి విజయవంతంగా పూర్తి చేస్తున్నారని అన్నారు.మాజీ కార్పొరేటర్, ఖమ్మం నియోజకవర్గ ఇన్‌చార్జి కమర్తపు మురళి మాట్లాడుతూ ఖమ్మం నగర అభివృద్ధికి ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయిస్తున్నారని తెలిపారు. సమీకృత పాఠశాల, కాళోజీ నారాయణ రావు కళాశాల, ఇస్కాన్ ఆలయం, వైద్య కళాశాలతో పాటు అధునాతన క్రీడా మైదానం ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గం లో తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయం, ఖిలా నుంచి నరసింహస్వామి ఆలయం వరకు రోప్‌వే, మున్నేరు రక్షణ గోడ, తీగల వంతెన వంటి పర్యాటక అభివృద్ధి కేంద్రాలను తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. వేల కోట్ల రూపాయలతో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ఖమ్మం అభివృద్ధికి చిరునామాగా నిలుస్తున్న తుమ్మలతో మరొకరు పోటీ పడటం అసాధ్యమని వ్యాఖ్యానించారు.ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రఘునాథపాలెం మండలం ఒకప్పుడు కరువుతో అల్లాడుతూ, పంటలు పండక ప్రజలు వలసలు వెళ్లే పరిస్థితి ఉండేదన్నారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా మండలాన్ని సస్యశ్యామలం మిగతా 8లో

# ఆగస్టు 17 నుంచి మండల ప్రజావాణి

## కలెక్టర్ దివాకర్ టిఎస్



**ఖమ్మం కార్పొరేషన్ , ఆగస్టు- 14 (జనంసాక్షి)** మండల స్థాయిలో ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో ఆగస్టు 17వ తేదీ (సోమవారం) నుంచి ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించుచున్న ప్రజావాణి కార్యక్రమాన్ని మండల కేంద్రాల్లోను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. శు క్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో మండల ప్రజావాణి నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నాం 1 గంట వరకు మండల ప్రజావాణి కార్యక్రమాన్ని సంబంధిత ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించాలన్నారు.మండల ప్రజావాణి నిర్వహణకు అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణను ఆగస్టు 16వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లకు లాగిన్ ఐడీలు, యూజర్ గైడ్స్ అందజేయాలని సూచించారు.ప్రజావాణి నిర్వహించే ప్రదేశంలో ప్రజలకు, అధికారులకు అనుకూలంగా సీటింగ్ ఏర్పాట్లు చేయడంతో పాటు కంప్యూటర్, ప్రింటర్, స్కానర్ తదితర పరికరాలను సిద్ధంగా ఉంచాలని అన్నారు. మండల ప్రజావాణి ప్రారంభం, నిర్వహణపై విస్తృతంగా ప్రచారం చేపట్టాలని, మండల స్థాయి అధికారులందరూ తప్పనిసరిగా హాజరయ్యేలా ముందస్తుగా సమాచారం పంపాలని ఆదేశించారు. ఈ సమీక్షలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్, డీఎంహెచ్ఓ డాక్టర్ రామారావు, డీసీఓ గంగాధర్, డీఎస్ఓ చందన్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి, ఆర్డబ్ల్యూఎస్ ఇఇ వాణిశ్రీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పెరుగుతున్న గంజాయి కేసులు



వార్తా లోపలి పేజీలో




**భద్రాచలం ఆగస్టు 14 (జనంసాక్షి)** పవిత్ర భద్రాద్రి రామాలయ పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో అక్రమ మద్యం విక్రయాల ఆరోపణలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మద్యం దుకాణాలు మూసి వేయాల్సి ఉండగా.. ఇదే అదనుగా కొందరు వైన్ షాపుల నిర్వాహకులు ముందస్తుగా మద్యం నిల్వలను బెల్ట్ షాపులకు తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**- 'డ్రై డే'కు ముందే స్టాక్ మాయం?**

వైన్ షాపుల్లోని చీప్ లిక్కర్, క్వార్టర్ బాటిళ్లు, 90 ఎంఎల్ బాటిళ్లు తదితర మద్యం సీసాలను ముందుగానే బెల్ట్ షాపులకు తరలిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా విని పిస్తున్నాయి. అధికారిక మద్యం దుకాణాలు మూసివున్న సమయంలోనూ విక్రయాలు కొనసాగించేందుకు కొం దరు అక్రమ వ్యాపారులు ముందస్తుగా నిల్వలు ఏర్పాటు చేసుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**- షాపులు మూసినా.. విక్రయాలు మాత్రం కొనసాగుతాయా?**

డ్రై డే రోజున వైన్ షాపులు మూసివుండాల్సి ఉండగా.. బెల్ట్ షాపుల ద్వారా మద్యం అందుబాటులోకి వస్తే ప్రభుత్వ నిబంధనల ఉద్దేశమే ప్రశ్నార్థకంగా మారుతుందని ప్రజలు అంటున్నారు. ముఖ్యంగా పండుగలు, సెలవు రోజులను ఆసరాగా చేసుకుని అక్రమ విక్రయాలు సాగుతున్నాయనే ఆరోపణలపై అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు.

**- ధరలకు రెక్కలు.. మందుబాబులకు షాక్!**

డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని అక్రమంగా విక్రయించే మద్యం ధరలను ఇష్టారాజ్యంగా పెంచే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైన్ షాపులు మూసివున్న సమయంలో ఒక్కో బాటిల్‌పై అధిక ధర వసూలు చేస్తూ వినియోగదారులను దోచుకునే పరిస్థితి ఏర్పడవచ్చని చెబుతున్నారు.

**బెల్ట్ షాపులపై చర్యలు ఎక్కడ?**

భద్రాచలం పట్టణంలో బెల్ట్ షాపుల వ్యవహారంపై గతంలో పలుమార్లు ఆరోపణలు, మిగతా 2లో



# బీఆర్ఎస్ హయాంలో పరుగులు పెట్టిన అభివృద్ధి

## మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

**ఖమ్మం కార్పొరేషన్, ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో,ఆగస్టు 13 (జనంసాక్షి):** స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలే స్ఫూర్తిగా ప్రజా సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలి.ఖమ్మం మరింత ప్రగతిని సాధించాలని పువ్వాడ ఆకాంక్షించారు. స్వాతంత్ర్య సమర యోధుల ఆశయాలకు అనుగుణంగా ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆకాంక్షించారు. శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజా సంక్షేమంతో పాటు మౌలిక వసతులు, సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, పట్టణాభివృద్ధి, గ్రామీణాభివృద్ధి, ఉపాధి రంగాల్లో అనేక కీలక కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. మిగతా 2లో

# బీఆర్ఎస్ హయాంలో పరుగులు పెట్టిన అభివృద్ధి

## మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఖమ్మం జిల్లా, ఖమ్మం నగర అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత లభించడంతో గణనీయమైన పురోగతి సాధించామని పేర్కొన్నారు. తన మంత్రిత్వ కాలంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఖమ్మం ప్రజల ప్రయోజనాలను, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రోడ్లు, వంతెనలు, డ్రైనేజీ, తాగునీరు, ప్రభుత్వ భవనాలు, పట్టణ సుందరీకరణ, గ్రామీణ మౌలిక వసతులు తదితర రంగాల్లో అనేక అభివృద్ధి పనులను చేపట్టామని వివరించారు.

ఖమ్మం జిల్లాలో సాగునీటి విస్తరణకు బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని సీతారామ ఎత్తిపోతల పథకం, భక్త రామదాసు ఎత్తిపోతల పథకం వంటి కీలక ప్రాజెక్టుల ద్వారా సాగునీటి సౌకర్యాన్ని విస్తరించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణ, సాగునీటి వనరుల బలోపేతం, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ సురక్షిత తాగునీరు అందించే దిశగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నాయని తెలిపారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఖమ్మం నగరం, జిల్లా పరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు భవిష్యత్ అభివృద్ధికి బలమైన పునాదులు ఏర్పడ్డాయని మాజీ మంత్రి పువ్వాడ పేర్కొన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను కొనసాగించడంతో పాటు వాటిని మరింత విస్తరించి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కొత్త ప్రాజెక్టులు, మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రభుత్వానికి సూచించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక సమానత్వం దిశగా ముందుకు సాగాలని బీఆర్ఎస్ ప్రభుత్వం ఖమ్మం జిల్లాకు అందించిన అభివృద్ధి పునాదులపై మరింత ప్రగతిని సాధించి, ఖమ్మం జిల్లా, ఖమ్మం నగరం రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# సెలవు రోజునా 'బెల్ట్' దందా..!

ఫిర్యాదులు వెలువడినా.. ఆశించిన స్థాయిలో చర్యలు కనిపించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయా? వైన్ షాపుల నుంచి అక్రమంగా స్టాక్ తరలిస్తున్నారా? అనే అంశాలపై ఎక్సైజ్ అధికారులు సమగ్రంగా తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.

**- కొన్ని చోట్ల 'బెల్ట్' కాదు.. ఏకంగా బార్‌లే!**

పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో బెల్ట్ షాపులు బార్ షాపులను తలపించేలా మారిపోయాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రద్దీ ప్రాంతాలు, ప్రధాన రహదారులు, నివాస ప్రాంతాల సమీపంలోనూ మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. దీనివల్ల కుటుంబాలతో బయటకు వచ్చే ప్రజలు, మహిళలు, భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు చెబుతున్నారు.

**- చలాన్లలో చూపే శ్రద్ధ.. అక్రమ మద్యంపైనా చూపాలి.**

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే వెంటనే చలాన్లు విధించే అధికారులు.. అదే స్థాయిలో అక్రమ మద్యం విక్రయాల నియంత్రణపైనా దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. పోలీసులు, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి డ్రై డే సందర్భంగా అక్రమ విక్రయాలపై నిఘా పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

**పుణ్యక్షేత్ర ప్రతిష్ఠను కాపాడాలి**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి పుణ్యక్షేత్రం కావడంతో పట్టణంలో బహిరంగంగా లేదా అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆలయ పరిసరాలు, ప్రధాన రహదారులు, రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

**- ఇకనైనా 'బెల్ట్'పై బిగించాలి పట్టు!**

ఆగస్టు 15 డ్రై డే సందర్భంగా అక్రమ మద్యం విక్రయాలకు అడ్డుకట్ట వేసేందుకు ముందస్తు తనిఖీలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వైన్ షాపుల నుంచి బెల్ట్ షాపులకు మద్యం తరలిస్తున్నారనే ఆరోపణలపై విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

'డ్రై డే' పేరుతో షాపులు మూసేసి.. బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మకాలు సాగితే నిబంధనలు కాగితాలకే పరిమితమవుతాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులబి తనిఖీలతోనే ఆరోపణలకు తెరపడుతుందా.. లేక 'బెల్ట్' దందా యథావిధిగా కొనసాగుతుందా అన్నది వేచి చూడాల్సిందే.



# జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యం

**○ జనసేన డివిజన్ నాయకులు అల్లాడి వెంకటేశ్వరావు, బండి రాంప్రసాద్**

**భద్రాచలం ఆగస్టు 14 (జనంసాక్షి)**

భద్రాచలం నియోజకవర్గంలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా శనివారం భద్రాచలంలో ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు అల్లాడి వెంకటేశ్వరరావు, బండి రాంప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం భద్రాచలంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. శనివారం జరిగే సమావేశంకు ముందు పట్టణంలో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపేలా భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. భద్రాచలం బ్రిడ్జి సెంటర్ నుంచి ప్రారంభమయ్యే ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా కేకే ఫంక్షన్ హాల్ వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గం లోని అన్ని మండలాలు, గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసేనాని అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేందుకు ఈ సమావేశం దిశానిర్దేశం చేయనుందని తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో నియోజకవర్గ స్థాయి నాయకులు బండారు శ్రీకాంత్ , సోషల్ మీడియా ఇన్ చార్జి పొంది వంశీ, దేగల శివ తదితరులు పాల్గొన్నారు.

# చిలకమర్రి గ్రామపంచాయతీ రేషన్ డీలర్ ను తొలగించాలని బిఆర్ఎస్ నాయకుల డిమాండ్

**పి.ఏ.పల్లి /గుడిపల్లి, ఆగష్టు 14(జనంసాక్షి ):** గుడిపల్లి మండలంలోని చిలకమర్రి గ్రామ పంచాయతీ రేషన్ షాప్ నంబర్.1 డీలర్‌గా విధులు నిర్వహిస్తున్న కొర్ర బాలకృష్ణ చౌహాన్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని గ్రామ సర్పంచ్ అశ్విని రాజేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బాలకృష్ణ చౌహాన్ గుడిపల్లి మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిగా,కాంగ్రెస్ పార్టీ సభ్యునిగా కొనసాగుతూ రేషన్ డీలర్‌గా పనిచేస్తున్నారని తెలిపారు.పార్టీ పదవిలో ఉంటూ రేషన్ విధులు నిర్వహించడం సరికాదని,ఆయనపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గుడిపల్లి మండల తహసీల్దార్‌కు శనివారం వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎల్గురి వల్లపు రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మునగాల అంజిరెడ్డి,గుడిపల్లి సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి,నాయకులు అర్వపల్లి నర్సింహా,తోటకూరి పరమేష్,ఎర్ర యాదగిరి,బోడ నాగరాజు,కత్తుల రమేష్,కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అంశాలపై సబ్ కలెక్టర్ సమీక్ష



**కల్లూరు ఆగస్టు 14(జనం సాక్షి)**

కల్లూరు తహసీల్దార్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, అధ్యక్షతన రెవెన్యూ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్నరిజిస్ట్రేషన్స్లాట్లు,భూభారతి?రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు, సదాబైనామా దరఖాస్తులు, ప్రజా ఫిర్యాదులు?ఏటి ఆర్ లు, మీ సేవా ధ్రువపత్రాల దరఖాస్తులు తదితర అంశాలపై మండల స్థాయి అధికారులతో సమగ్రంగా సమీక్షించారు.

ప్రతి అంశంలో పెండింగ్‌ను తగ్గించి, నిర్ణీత గడువులో దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు రెవెన్యూ సేవలు వేగవంతంగా, పారదర్శకంగా అందేలా చర్యలు చేపట్టాలని, ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, తీసుకున్న చర్యల నివేదికలను సకాలంలో సమర్పించాలని సూచించారు.అలాగే భూభారతి?రెవెన్యూ సదస్సులు, సదాబైనామా, రిజిస్ట్రేషన్, మీ సేవా దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, ఎటువంటి పెండింగ్ లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని సబ్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజల రెవెన్యూ సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించి, ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# మిథిలా ప్రాంగణంలో ప్రత్యేక సమాచార కేంద్రం ప్రారంభం

**○ స్వామి వారిని దర్శించుకున్న రంపచోడవరం ఎమ్మెల్యే**

**○ రామయ్యకు వైభవంగా నిత్యకల్యాణం**

**భద్రాచలం ఆగస్టు 14 (జనంసాక్షి)**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం మిథిలా ప్రాంగణం వద్ద ప్రత్యేక సమాచార కేంద్రాన్ని ఆలయ ఈవో శుక్రవారం ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా ఆలయానికి సంబంధించిన దర్శన వేళలు, సేవలు, కార్యక్రమాలు, భక్తులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలపై పూర్తి సమాచారాన్ని అందించనున్నారు. రాబోయే రోజుల్లో ఇదే సమాచార కేంద్రం వద్ద స్వామివారి వివిధ సేవలకు సంబంధించిన టికెట్లను విక్రయించేలా చర్యలు చేపడుతున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. దర్శనానికి వచ్చే భక్తులు సమాచార కేంద్రాన్ని సంప్రదించి తమకు అవసరమైన వివరాలను తెలుసుకోవడంతో పాటు స్వామివారి వివిధ కార్యక్రమాలు, సేవల్లో పాల్గొనేలా అధికారులు చొరవ తీసుకుంటున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సమాచారాన్ని ఒకే చోట అందించాలనే ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవోలు, సూపరింటెండెంట్లు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



**- స్వామివారిని దర్శించుకున్న ఏపీలోని రంపచోడవరం ఎమ్మెల్యే**

మిరియాల శిరీష శ్రీ సీతారామచంద్రస్వామివారిని శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆమె ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆమెకు ఆలయ అధికారులు వేద ఆశీర్వచనం అందజేయడంతో పాటు తీర్థ ప్రసాదాలను ఇచ్చారు.



**- రామయ్యకు వైభవంగా నిత్యకల్యాణం**

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి నిత్యకల్యాణం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. విశ్వక్సేనార్చనన, పుణ్యాహవచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం ను వైదిక బృందం నిర్వహించారు.

## విలీన మండలాల్లో జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఏర్పాటు చేయాలి

### భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రతినిధుల డిమాండ్

**భద్రాచలం ఆగస్టు 14 (జనంసాక్షి)**

ఆంధ్రప్రదేశ్ లో విలీనమైన ముంపు మండలాలైన ఎటపాక, చింతూరు ప్రాంతాల్లో ఏదో ఒక చోట జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టును ఏర్పాటు చేయాలని కోరుతూ భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవిని శుక్రవారం భద్రాచలంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. విలీన మండలాల ప్రజలు న్యాయపరమైన సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని బార్ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు సత్వర న్యాయం అందుబాటులో ఉండేలా ఎటపాక లేదా చింతూరులో జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టును ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని కోరారు. బార్ అసోసియేషన్ ప్రతినిధులు సమర్పించిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి స్వీకరించారు. కోర్టు ఏర్పాటు అంశాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాసన్ , ఉపాధ్యక్షుడు సున్నం రమేష్ , జనరల్ సెక్రటరీ పూసాల శ్రీనివాసాచారి, జాయింట్ సెక్రటరీ తాతా లలిత, కల్చరల్ సెక్రటరీ బండి రాంప్రసాద్, లేడీ రిప్రజెంటేటివ్ తరుణి, సీనియర్ న్యాయవాదులు పేరాల నాగరాజు, ఈసంపల్లి శ్రీనివాస్, విజ్జగిరి రవితేజ, వలవల సురేష్ కుమార్, వై. రాజేష్ , కోరసా నరేష్, పడిసిరి శ్రీనివాస్ తదితరులు, తెలుగుదేశం పార్టీ నాయకుడు వల్లభనేని చందు పాల్గొన్నారు.

## భారతీయ మజ్దూర్ సంఘ్ నూతన కమిటీ ఏర్పాటు

### జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా గోరంట్ల నారాయణ , యార్లగడ్డ రాఘవ రావు

**ఖమ్మం, ఆగస్టు 14 (జనంసాక్షి) :**

భారతీయ మజ్దూర్ సంఘ్ (బి ఎం ఎస్ ) ఖమ్మం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఖమ్మంలోని మాధవ సేవా నిలయం, మామిళ్లగూడెంలో నిర్వహించిన జిల్లా సమావేశంలో నూతన జిల్లా కమిటీని ప్రకటించారు. ఈ సమావేశానికి బి ఎం ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రామ్ మోహన్ జీ ముఖ్య అతిథిగా హాజరై నూతన జిల్లా కమిటీని ప్రకటించి, నూతన బాధ్యులకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా బి ఎం ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా గోరంట్ల నారాయణ , జిల్లా కార్యదర్శిగా యార్లగడ్డ రాఘవ రావు ఉపాధ్యక్షులుగా రాయల సీతయ్య , తోడుపునూరు రవీందర్ , శ్రీలత, పున్నారావు ఆర్గనైజింగ్ సెక్రటరీగా దగ్గుమాటి వేణుగోపాల్ సెక్రటరీలుగా గుంటి గౌతమ్ పోతగాని రంజిత్ కుమార్ కామన్ వెంకటేశ్వర్లు మిక్కిలినేని సునీల్ జిల్లా కోశాధికారిగా కోయినేని ప్రదీప్ , జిల్లా కార్యవర్గ సభ్యులుగా బోడ కృష్ణ, నున్నా వినోద్, మరికంటి సంతోష్, మండవ నరేందర్ తదితరులను జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమించారు. నూతన జిల్లా అధ్యక్ష కార్యదర్శి లు గోరంట్ల నారాయణ , యార్లగడ్డ రాఘవ రావు లు మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలోని వివిధ రంగాల కార్మికుల సమస్యలను గుర్తించి, వారి హక్కులు మరియు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ శాఖలు, పరిశ్రమల యాజమాన్యాలు మరియు కార్మిక సంఘాలతో సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో బి ఎం ఎస్ జిల్లా నాయకులు, నూతన కార్యవర్గ సభ్యులు, అనుబంధ కార్మిక సంఘాల ప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. నూతన కమిటీకి పలువురు నాయకులు అభినందనలు తెలిపారు.





## బాధితురాలికి రూ.5 లక్షలకు ఎల్‌వోసీ అందజేసిన ఎమ్మెల్యే.

**భద్రాచలం ఆగస్టు 14 (జనంసాక్షి)**

అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దుమ్ముగూడెం మండలం బైరాగులపాడుకు చెందిన తుర్రం మహేశ్వరి కుటుంబానికి భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆర్థిక భరోసా కల్పించారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్ ఓసీ ద్వారా మంజూరైన రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అనారోగ్యంతో చికిత్స పొందుతున్న మహేశ్వరి కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే ఎల్ ఓసీ ద్వారా ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలవడమే ప్రజాసేవకు అసలైన అర్థమన్నారు. అత్యవసర వైద్య చికిత్సకు ప్రభుత్వం అందించే సహాయాన్ని అర్హులకు అందేలా కృషి చేస్తామని తెలిపారు. తమ కుటుంబానికి ఆపద సమయంలో ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు మహేశ్వరి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రత్నం రమాకాంత్, భీమవరపు వెంకటరెడ్డి, చింతాడి రామకృష్ణ, గుండెపల్లి హనుమంతురావు, కంప్యూటర్ ఆపరేటర్ మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



## లోటు వర్షపాతం.. ప్రత్యామ్నాయ పంటలే శరణ్యం

### అశ్వారావుపేట డివిజన్‌లో 35 శాతం లోటు..

### వరి సాగు 8 వేల ఎకరాలకు పైగా తగ్గుదల

**చంద్రుగొండ,ఆగస్టు 14 (జనంసాక్షి) :**

అశ్వారావుపేట వ్యవసాయ డివిజన్‌లో వానాకాలం–2026లో వర్షపాతం లోటు రైతులను ఆందోళనకు గురిచేస్తుందని ఏడీఏ పెంటేల రవికుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన చంద్రుగొండ మండలంలోని పలు వ్యవసాయ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 13 నాటికి సాధారణంగా 594.2 మి.మీ. వర్షపాతం నమోదుకావాల్సి ఉండగా 385.4 మి.మీ. మాత్రమే నమోదై 35 శాతం లోటు నెలకొంది. దీంతో ప్రస్తుత పరిస్థితుల్లో వరి సాగు చేయడం సాధ్యం కాదని, బోరు నీటి సౌకర్యం ఉన్న రైతులు కూడా వరి నాట్లు వేయకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలని సూచించారు. డివిజన్‌లో గతేడాది 40,206 ఎకరాల్లో వరి సాగు కాగా, ఈ ఏడాది ఇప్పటివరకు 31,446 ఎకరాలకు పరిమితమైంది. అంటే 8 వేల ఎకరాలకు పైగా వరి సాగు విస్తీర్ణం తగ్గింది. ఈ భూముల్లో మినుము, పెసర, అలచంద, వేరుశనగ, మొక్కజొన్న, జొన్న తదితర తక్కువ నీటి అవసరమయ్యే పంటలను సాగు చేయాలని అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. డివిజన్‌లో మండలాల వారీగా రైతుల ప్రాధాన్యతకు అనుగుణంగా పంటల సాగు కొనసాగుతోంది. అశ్వారావుపేటలో మినుము, చంద్రుగొండలో మిరప, దమ్మపేటలో వేరుశనగ, మొక్కజొన్న, ఆయిల్‌పామ్, ములకలపల్లిలో వేరుశనగ, మొక్కజొన్న, యూకలిప్టస్ సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. మినుము విత్తనాలను ఆత్మనిర్భరత మిషన్ పథకం కింద 50 శాతం రాయితీపై అందిస్తున్నట్లు ఏడీఏ పెంటేల రవికుమార్ తెలిపారు. ఇక వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నేల తేమ సంరక్షణ, నీటి వినియోగ సామర్థ్యం పెంపు, పంటల వైవిధ్యీకరణతో పాటు ఉద్యానవనాలు, పశుసంవర్ధక, మత్స్య తదితర అనుబంధ రంగాల ద్వారా రైతుల ఆదాయాన్ని స్థిరీకరించాల్సిన అవసరం ఉందని అధికారులు సూచిస్తున్నారు. మండలాల వారీగా వర్షపాతం లోటు: అన్నపురెడ్డిపల్లి 33 శాతం, అశ్వారావుపేట 49.4 శాతం, ములకలపల్లి 42 శాతం లోటు నమోదైంది. దమ్మపేటలో 60.5 శాతం లోటు నమోదుకాగా, చంద్రుగొండలో మాత్రం సాధారణం కంటే 14 శాతం అధిక వర్షపాతం నమోదయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో వినయ్, రైతులు పాల్గొన్నారు.




## కోయ భాషలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ ఆహ్వాన పత్రికలు

### ం ఐటీడీఏ పీవో బి రాహుల్

**భద్రాచలం ఆగస్టు 14 (జనంసాక్షి)**



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కోయ భాషలో ఆహ్వాన పత్రికలను ముద్రించి పంపిణీ చేసినట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. రాష్ట్ర మంత్రులు, గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్లు, ఐటీడీఏ ఏజెన్సీ ప్రాంత పరిధిలోని శాసనసభ్యులు, జిల్లా అధికారులు, ఇతర ప్రముఖులకు తెలుగు లిపిలో కోయ భాషలో రూపొందించిన ఆహ్వాన పత్రికలను అందించినట్లు ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు అంతరించిపోకుండా పరిరక్షించడంతో పాటు, గిరిజన యువతకు తమ భాష, సంస్కృతిపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో కోయ భాషకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు రాహుల్ తెలిపారు. ఇందులో భాగంగానే 80వ స్వాతంత్ర్య దినోత్సవ ఆహ్వాన పత్రికలను కోయ భాషలో ముద్రించి పంపిణీ చేసినట్లు వెల్లడించారు.

## భారతీయ సేవా సమితి ఆధ్వర్యంలో జెండా ప్రదర్శన..

**మణుగూరు, ఆగస్టు 14 (జనంసాక్షి):**





దేశం పై భక్తిని యువతలో పెంపొందించడమే లక్ష్యంగా జాతీయ జెండా ప్రదర్శన చేస్తున్నామని భారతీయ సేవా సమితి సభ్యులు దుగ్గి బ్రహ్మ తేజ అన్నారు. శుక్రవారం మణుగూరు పట్టణంలో 200 మీటర్ల జాతీయ జెండా ప్రదర్శన నిర్వహించారు. భారత స్వాతంత్ర 80వ దినోత్సవాన్ని పురస్కరించుకొని మణుగూరు అశోక్ నగర్ నుండి సురక్ష బస్టాండ్ వరకు జాతీయ పతాక ప్రదర్శన ర్యాలీ ని ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎంతో మంది వీరుల త్యాగ ఫలితం మరెంతో ప్రాణాలర్పించిన మహనీయుల ఆశయాలను గుర్తు చేస్తు 200 మీటర్ల మువ్వన్నెల జాతీయ పతాక ప్రదర్శనలో యువత దేశభక్తిని చాటుకున్నారు. విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పుర ప్రముఖులు దేశభక్తులు , పలు సంఘాల నాయకులు జెండా ప్రదర్శనలో చురుకుగా పాల్గొన్నారు.. జాతీయ జెండా ప్రదర్శనలో యువత ఎంతో చైతన్యవంతులుగా చేయడమే లక్ష్యంగా దేశంపై భక్తిని యువతలో పెంపొందించి యువతను చెడు అలవాట్లకు బానిసలు కాకుండా దేశం పై ప్రేమను కుటుంబం పై అభిమానాన్ని పెంపొందించుతూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా ఈ మువ్వన్నెల జెండా ప్రదర్శన ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దోసపాటి నాగేశ్వరరావు, దోసపాటి ధర్మారావు, పట్టణ ప్రముఖులు, యువత, వ్యాపారస్తులు, డిగ్రీ కాలేజ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు .

# ఆరెగూడెంలో గడపగడపకూ 'మార్నింగ్ వాక్'

○ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న ఆదేశాలతో ముమ్మర పర్యటన

○ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆరా

○పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు

**మోటకొండూరు, ఆగస్టు 14(జనంసాక్షి):** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో, ఆలేరు ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న ఆదేశాల మేరకు మోటకొండూరు మండలం ఆరెగూడెం గ్రామంలో శుక్రవారం ఉదయం 'ఇంటింటా మార్నింగ్ వాక్' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తెల్లవారుజామునే గడపగడపకూ వెళ్లి ప్రజలను కలుసు కున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు వారు అవగాహన కల్పించారు. ప్రధానంగా ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఉచిత కరెంటు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, కళ్యాణ లక్ష్మి తదితర పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయో అడిగి తెలుసు కున్నారు. అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా తమ వంతు కృషి చేస్తామని వారు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరెగూడెం సర్పంచ్ పేరబోయిన దివ్య మకరజ్యోతి కార్తీక్, ఉప సర్పంచ్ లత నాగరాజు, గ్రామ పంచాయతీ సెక్రటరీ జమ్ము నాయక్, వార్డు సభ్యులు పల్లె భాస్కర్, బరిగెల వెంకటేష్, మారబోయిన పద్మ పాండు, కొల్లూరి ఉప్పలమ్మ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొల్లూరి హరిబాబు, ఉపాధ్యక్షులు పేరబోయిన శంకర్, పార్టీ నాయకులు రాజశేఖర్, జానీ ప్రసాద్, పద్మనాభం మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# యోగసాధన, ప్రాణాయామంతో ఆరోగ్యం

**చిట్యాల ఆగస్టు 14 ( జనం సాక్షి):** అందరు యోగసాధన ప్రాణాయామం చేయడం తో ఆరోగ్యం గా ఉండవచ్చని సంకల్ప క్రియ యోగ గురువు రఘు గురూజీ అన్నారు. చిట్యాల లో ఈనెల 6వ తేది నుండి శ్రీ దత్త ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక లక్ష్మి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఉచిత సంకల్ప క్రియా యోగా శిక్షణా కార్యక్రమం శనివారం పూర్తి కాగా ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా యోగసాదకులనుద్దేశించి రఘు గురూజీ మాట్లాడుతూ ఆధునిక కాలం లో చాలా మందికి అనారోగ్య సమస్యలు తీవ్రమవుతున్నాయని వాటి పరిష్కారం కోసం అష్టకష్టాలు పడుతున్నారన్నారు. దైనందిన జీవితంలో మార్పులు తీసుకొచ్చేందుకు అనారోగ్య సమస్యలను తొలగించుకునేందుకు ఆసుపత్రుల చుట్టూ తిరగలేక మందులు వేసుకులేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి మందులు లేకుండా ఆరోగ్యంగా ఉండాలంటే ఒక్కటే పరిష్కార మార్గమని అదే ఎలాంటి ఖర్చులేని యోగసాధనే అని అన్నారు. నిత్యం యోగసాధన, ప్రాణాయామం, ధ్యానంతో అమృతాహారం టి అనారోగ్యం దూరమై ఆరోగ్యం గా జీవించవచ్చన్నారు. ప్రతి ఒక్కరు యోగసాధన, ప్రాణాయామం, ధ్యానం నిత్య జీవితం లో భాగం చేసుకుని అమృతహారంను తీసుకుంటికి ఆరోగ్యవంతమైన జీవనాన్ని కొనసాగించాలని కోరారు.× అనంతరం యోగసాదకులతో గ్రూప్ ఫోటో దిగారు. కార్యక్రమం లో యోగ శిక్షకుడు దన్నాడ నాయుడు, బూరుగు కృష్ణయ్య, కంచర్ల ఈశ్వరయ్య, కాచం వెంకటేశ్వర్లు, మాస శ్రీనివాస్, రేగొండ వేణుమాధవ్, కాచం రమేష్, పాలాది రమేష్ కాచం జ్యోతి, పందిరి అర్చన, దాడి అరుణ, లక్ష్మి, అనిత తదితరులు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న విద్యుత్ ఉద్యోగుల నిరసన

**భద్రాచలం ఆగస్టు 14 (జనంసాక్షి)** విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ఉద్యోగులు చేపడుతున్న న్యాయమైన ఆందోళనకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ విద్యుత్తు సంస్థ ఉద్యోగులంతా శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా భద్రాచలం విద్యుత్తు సంస్థ జేఏసీ నాయకులు మాట్లాడుతూ విద్యుత్ సంస్థల ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా ఉద్యోగులంతా ఐక్యంగా పోరాడా ల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కార్మికులు, ఉద్యోగు లు, ఉద్యోగ సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చినప్పుడే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తే ఉద్యోగుల భవిష్యత్తు, మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అందరూ ఐక్యంగా ఉద్యమించి తమ న్యాయమైన హక్కులను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ నర్సింహారావు, ఏఏవో సత్యనారాయణ, ట్రేడ్ యూనియన్ నాయకులు వెంకట్రాజు, రామకృష్ణ, ఉదయ్, కేటీఎన్ మూర్తి పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలపై ఐజేయు నిరంతర పోరాటం చేస్తుంది

జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అక్రిడేషన్ కమిటీ సభ్యులు రవీందర్ శర్మ

**తుంగతుర్తి ఆగస్టు 14 (జనం సాక్షి)** జర్నలిస్టుల సమస్యలపై టి యు డబ్ల్యు జే( ఐ జేయు) నిరంతర పోరాటం చేస్తుందని జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అక్రిడేషన్ కమిటీ సభ్యులు శంకరమంచి రవీందర్ శర్మ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో మండల జర్నలిస్టుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు, ఇప్పటివరకు జిల్లాలో అర్హులైన వారందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరయ్యాయని అన్నారు, అక్రిడేషన్ కార్డులు అనేది నిరంతర ప్రక్రియ అని అన్నారు, జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని అన్నారు, తెలంగాణలో జర్నలిస్టుల సమస్యలపై టి యు డబ్ల్యు జే ఐజేయు కు పూర్తి అవగాహన ఉందని అన్నారు, ప్రతి ఒక్క జర్నలిస్ట్ కు ఇళ్లస్థలాలు,హెల్త్ కార్డులు ఇప్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు, రాష్ట్ర ఐజేయు ఆదేశాల మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా ఆయన వ్యవహరించారు అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, అధ్యక్షుడుగా పూసపల్లి యాదగిరి, ఉపాధ్యక్షులుగా ఒరుగంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కోదాటి విక్రమ్, కోశాధికారిగా కొండగడుపుల ఎల్లయ్యను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు తాళ్లపల్లి సోమన్న, వడ్లకొండ శ్రీనివాస్, ఎండి నసిరుద్దీన్, ఎండి మాజిద్, అండం సైదులు, భూపతి సైదులు, వర్దెల్లి వీరమల్లు, బింగి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ -పూలే త్యాగాలే సామాజిక మార్పుకు పునాది

సామాజిక, ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

**భద్రాచలం ఆగస్టు 14 (జనంసాక్షి)** మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సాగించిన సామాజిక పోరాటాలు, చేసిన త్యాగాల ఫలితంగానే అణగారిన వర్గాలకు నేడు విద్య, హక్కులు, ఆత్మగౌరవం, సమానత్వం లభిస్తున్నాయని పలువురు వక్తలు అన్నారు. శుక్రవారం భద్రాచలంలో సామాజిక, ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న తాండ్ర రమణ మాట్లాడుతూ భద్రాచలంలో కళలు, కళాకారులను ప్రోత్సహించే మంచి వాతావరణం ఉందన్నారు. సామాజిక మార్పు కోసం కళారూపాలను వినియోగించడం అభినందనీయమని, అంబేద్కర్ , పూలే జీవిత చరిత్రలను నాటికల రూపంలో ప్రజలకు అందించడం గొప్ప ప్రయత్నమని పేర్కొన్నారు. నాటికలకు విస్తృత ప్రచారం కల్పించి పెద్ద సంఖ్యలో ప్రజలు వీక్షించేలా చూడాలని కోరారు. బీసీ ఐక్యవేదిక డివిజన్ అధ్యక్షుడు బొలిశెట్టి రంగారావు మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలు గౌరవంగా జీవించేందుకు పూలే, అంబేద్కర్ చేసిన పోరాటాలు ప్రధాన కారణమన్నారు. విద్య, సామాజిక సమానత్వం, హక్కుల కోసం వారు సాగించిన ఉద్యమాలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. నాటికల విజయవంతానికి బీసీ సంఘాల తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆదివాసీ సంఘం నాయకుడు పూనె వీరభద్రం, టీఎస్టీవో నాయకుడు చల్లగుల్ల నాగేశ్వరరావు, గ్రీన్ భద్రాద్రి కార్యదర్శి రంజిత్ నాయక్, మైనార్టీ నాయకులు మున్నాఫ్ , సర్వర్, ఎర్రంశెట్టి వెంకటరామారావు, పట్టణ నాయకులు పి.సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన రామరాజు కుటుంబానికి దుద్దుకూరి సుమంత్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆర్థిక సహాయం



**ఖమ్మం, (జనంసాక్షి)** జూలూరుపాడు మండల పరిధి రాంచంద్రపురం గ్రామంలో కూలి పనికి వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడిన ముక్తి రామరాజు కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు దుద్దుకూరి సుమంత్ ఆధ్వర్యంలోని సుమంత్ ఫ్రెండ్స్ సర్కిల్ అండగా నిలిచింది. ఇటీవల కూలి పనిలో భాగంగా మిషన్ రంపంతో చెట్ల కొమ్మలు కోస్తుండగా ప్రమాదవశాత్తు రంపం జారి రామరాజు చేతికి తగలడంతో తీవ్ర గాయమైంది. దీంతో గత నెల రోజులుగా ఆయన పనికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. కుటుంబ ఆర్థిక పరిస్థితి కూడా ఇబ్బందికరంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న దుద్దుకూరి సుమంత్ గురువారం రామరాజును పరామర్శించి, వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అందులో భాగంగా శుక్రవారం సుమంత్ ఫ్రెండ్స్ సర్కిల్ సహకారంతో ఒక క్వింటా బియ్యం, రూ.5,000 నగదు ఆర్థిక సహాయాన్ని రామరాజు కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా రామరాజు కుటుంబ సభ్యులు దుద్దుకూరి సుమంత్‌కు, సుమంత్ ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పేద, ఆపదలో ఉన్న కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని సుమంత్ ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గాదె కృష్ణయ్య, భూక్యా నర్సింహారావు, వాదే నర్సింహారావు, పూనెం నవీన్, ముక్తి రాజు, ముక్తి రమేష్, ముక్తి ఆదిలక్ష్మి, ముక్తి లక్ష్మి, ముక్తి వెంకటేశ్వర్లు, తాటి రాము, ఈసం శివాజీ, స్వరూప, దూరిశెట్టి నాగమణి, జారే కృష్ణయ్య, ఇర్ప సాయి, కల్తీ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ఆయకట్టులో వరికి బదులు ఆరుతడి పంటలు సాగు చేయాలి

**అనుముల, ఆగస్టు 14 జనంసాక్షి :**
నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు అధిక నీటి అవసరం ఉన్న వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలను సాగు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి వి. వినోద్ కుమార్ సూచించారు. అనుముల మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు అవగాహన కార్యక్రమానికి ఆయన హాజరై రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో కందులు, పెసర్లు, మినుములు, ఉలవలు, జొన్న తదితర ఆరుతడి పంటలను సాగు చేయడం ద్వారా తక్కువ నీటితో మంచి దిగుబడులు సాధించవచ్చన్నారు. రైతులు పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగులో వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలను తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగిస్తున్నామని, వ్యవసాయ అవసరాలకు నీటి విడుదల ఉండదని రైతులకు వివరించారు. అందువల్ల నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ఈ నెలాఖరు వరకు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి ప్రయోజనం పొందాలని కోరారు.



అధిక నీటి అవసరం ఉన్న వరి సాగును నివారించి, తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటల వైపు రైతులు దృష్టి సారించాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో హోలియా సహాయ వ్యవసాయ సంచాలకురాలు ఎం. సరితతో పాటు అనుముల, నల్లగొండ మండల వ్యవసాయ అధికారులు, శ్రీనాథపురం, ఇబ్రహీంపేట వ్యవసాయ విస్తరణ అధికారులు, ఇబ్రహీంపేట, హజారిగూడెం గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## టీటీడీ భూమిపై ఏసీబీ, విజిలెన్స్

# విచారణ జరపాలి

### మళ్లీ నిరాహార దీక్షకు సిద్ధం
### సంజయ్ దాస్ గౌడ్

**చిట్యాల ఆగస్టు 14 (జనంసాక్షి):**



చిట్యాల మున్సిపాలిటీ లోని టీటీడీ కల్యాణ మండపం నిర్మాణానికి కేటాయించిన భూమి అన్యాక్రాంతంపై ఏసీబీ, విజిలెన్స్ శాఖలతో సమగ్ర విచారణ జరిపించాలని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ డిమాండ్ చేశారు. 16 ఏళ్ల క్రితం టీటీడీ కల్యాణ మండపం కోసం నిరాహార దీక్ష చేపట్టిన విషయాన్ని గుర్తుచేస్తూ, భూమికి సంబంధించిన పాత రికార్డులు, కొలతలు, హామీలు, ప్రస్తుత పరిస్థితులపై విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. 1.12 గుంటల భూమి తగ్గిన అంశంతో పాటు కబ్జా ఆరోపణలను అధికారిక రికార్డుల ఆధారంగా తేల్చాలని, అక్రమాలు రుజువైతే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రయోజనాల కోసం అవసరమైతే మళ్లీ నిరాహార దీక్ష చేపడతానని ప్రకటించారు

## ఇక మండల పరిషత్ కార్యాలయంలోనే ప్రజావాణి

○కలెక్టరేట్ కు వెళ్లాల్సిన పనిలేదు ○ప్రజలకు తప్పనున్న వ్యయ ప్రయాసలు
○ ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహించాలని ఆదేశాలు జారి చేసిన ప్రభుత్వం

**బీబీనగర్ (జనంసాక్షి) :**




సమస్యల పరిష్కారం కోసం గ్రామాలు, మండలాల నుంచి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయానికి ప్రజావాణి కి వెళ్తూ ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చుకొని ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఇక నుంచి దూర భారం తగ్గనుంది. ప్రతి సోమవారం ఆయా మండల ప్రజా పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్ లో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు "మండల స్థాయి ప్రజావాణి" కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో ప్రజలకు కలెక్టరేట్కు వెళ్లాల్సిన పని తప్పనుంది అన్ని శాఖల మండల స్థాయి అధికారులు ప్రతి సోమవారం ప్రజావాణి కి తప్పకుండా హాజరు కావాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు వ్యయ ప్రయాసలతో జిల్లా స్థాయి ప్రజావాణికి వెళ్లకుండా మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో వారి సమస్యలను దరఖాస్తు రూపంలో సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు జత చేసి అందజేస్తే సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. మండల పరిషత్ లో నిర్వహించే ప్రజావాణి వలన త్వరగా సమస్యలు పరిష్కారమయ్యే అవకాశం ఉండనుంది. కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా స్థాయిలోని అన్ని మండలాల నుంచి ఒకేరోజు దరఖాస్తులు వస్తుండడం వలన సమస్యల పరిష్కారానికి సమయం పడుతుండడంతో మండలాల వారీగా ప్రజావాణిని నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని అధికారులు పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ప్రజావాణి నిర్వహించనున్నట్లు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు తెలిపారు.

# ఆకట్టుకున్న విద్యార్థుల భారీ తిరంగా ర్యాలీ

**నేరేడుచర్ల ఆగస్టు 14( జనంసాక్షి).**
భారత స్వతంత్ర పోరాటంలో వీర మరణం పొందిన ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే నేడు మనం స్వేచ్ఛ వాయువులతో అనుభవిస్తున్న స్వాతంత్రం అని భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోది ఇచ్చిన పిలుపుమేరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో శుక్రవారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి హాజరైన అనంతరం ఆమె మాట్లాడారు వ్యాపార పేరున నాడు భారతదేశానికి వచ్చిన బ్రిటిష్ సామ్రాజ్యవాదులు నాటి భారతీయులను అణిచివేసి సుమారు రెండు వందల సంవత్సరాలు నిరంకుశ పాలన చేసిన బ్రిటిష్ సామ్రాజ్యవాదులను తరిమి కొట్టి దేశానికి స్వాతంత్రం తెచ్చేందుకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ భగత్ సింగ్ అల్లూరి సీతారామరాజు వీర సావర్కర్,రాజ్ గురు ఇలా ఎందరో మహానుభావులు తృణపాయంగా ప్రాణాలు అర్పించారని నాటి భారత వీర పుత్రులను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత దేశభక్తితో దేశం కోసమే పని చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అంతకుముందు తిరంగా ర్యాలీలో పాల్గొన్న పుర ప్రజలకు పాఠశాల విద్యార్థులకు భారత జాతీయ పతాకాలను ఆమె



అందించారు. త్రివర్ణ పతాకాలను అందరూ తమ ఇంటిపై గౌరవంగా ఆవిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పినాకిల్ స్కూల్, శ్రీ వాణి స్కూల్, అంజలి స్కూల్, ప్రగతి స్కూల్, అభ్యాస్ స్కూల్, శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు విద్యార్థులు వెంటరాగా భారత్ మాతాకీ జై అంటూ అలా నాటి మహానుభావులను తలుచుకుంటూ త్రివర్ణ పతాకాలు చేతపట్టి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొనతం నాగిరెడ్డి చింతకుంట్ల రాజేష్ రెడ్డి హై స్కూల్ హెడ్మాస్టర్ బట్టు మధు పినాకిల్ స్కూల్ హెడ్మాస్టర్ మదార్ తాళ్ల నరేందర్ రెడ్డి, సంకల మద్ది సత్యనారాయణ రెడ్డి, మెట్టు శ్రీనివాస్ రెడ్డి, కడారి ఎల్లయ్య, నీల శ్రీనివాస్, తాటికొండ శ్రీనివాస్ రెడ్డి, నరి నాయక్, కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్, నాగయ్య బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి దేవి రెడ్డి నాగిరెడ్డి పురిమళ్ల రామ్మూర్తి, రాచకొండ శ్రీనివాస్, నారద మోహన్ రెడ్డి, శంకర్ రెడ్డి, శావయ్య జ్యూస్ అనిల్, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సోమవారం మండల స్థాయిలో

# ప్రజావాణి కార్యక్రమం

**నేరేడుచర్ల ఆగస్టు14 (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు,ప్రజల సమస్యలు త్వరగా పరిష్కరించేందుకు ప్రభుత్వం మండల స్థాయిలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు నేరేడుచర్ల ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి శుక్రవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం నేరేడుచర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన వినతులను పరిశీలించి సంబంధిత దరఖాస్తులను ప్రజావాణి పోర్టల్ లో నమోదు చేయించడం జరుగుతుందన్నారు. బాధితులకు రసీదులు అందజేసి, తమ శాఖ పరిధిలోని సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టి ప్రజావాణి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు



**నేరేడుచర్ల ఆగస్టు 14( జనంసాక్షి) :**
నేటి వర్షాకాల పరిస్థితులలో నీరు నిల్వ ఉండి దోమలు పెరిగి ఆరోగ్యాలు ఇబ్బంది జరగకుండా తమ ఇంటి పరిసరాలను ఎవరికి వారు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు పట్టణ ప్రజలకు సూచించారు. నేరేడుచర్ల పురపాలక పరిధిలోని 12 13 వార్డులలో ఇంటింటా పరిసరాలను పరిశీలించారు. పరిసరాలు ఏ విధంగా ఉండాలో అక్కడి ప్రజలకు ఆయన వివరించారు. ముఖ్యంగా నీరు నిలవకుండా ఉండాలని పాత డ్రమ్ములు టైర్లు వాడిన కొబ్బరి బోండాల లో నీరు నిల్వ ఉండటానికి అవకాశం ఉందని అటువంటి వాటిని వెంటనే మున్సిపాలిటీ సిబ్బంది పారిశుద్ధ కార్మికులకు అందివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు కృష్ణవేణి, కళ్యాణి రమ్య, చామకూరి సరస్వతి, రమ తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరీ దేవిగా కనకదుర్గమ్మ

### పూర్ణకుంభంతో ఎమ్మెల్యే వేముల వీరేశంకు స్వాగతం
### ఆలయ కమిటీకి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే

**చిట్యాల ఆగస్టు 14 (జనంసాక్షి):**



చిట్యాల మున్సిపాలిటీ లోని శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా చిట్యాల శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవాలయంలో అమ్మవారిని శాకాంబరీ దేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. పంచామృత అభిషేకం, గణపతి పూజ, మంటపారాధన, గోపూజ తదితర పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి వడి బియ్యం సమర్పించారు. ఎమ్మెల్యేకు పూర్ణకుంభ స్వాగతం నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, అమ్మవారి కృపాకటాక్షాలు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. శ్రావణమాస ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న ఆలయ చైర్మన్, డైరెక్టర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ పందిరి గీత రమేష్, వైస్ చైర్పర్సన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, ప్రధాన అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ డైరెక్టర్లు, కౌన్సిలర్లు, భక్తులు, పట్టణ ప్రముఖులు, సేవకులు పాల్గొన్నారు.

# సాగర్ ఎడమ కాలువకు నీళ్లు ఎప్పుడు?

- రాయలసీమకు నీటి తరలింపుపై మౌనం..
- తెలంగాణ రైతులకు మాత్రం నీటి కష్టాలా ?
- రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం
- హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి



గరిడేపల్లి, ఆగస్టు 14 (జనంసాక్షి): వర్షాభావ పరిస్థితులతో సాగర్ ఎడమ కాలువ పరిధిలోని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం స్పందించకపోవడంపై బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ఒకవైపు శ్రీశైలం పోతిరెడ్డిపాడు మార్గం ద్వారా రాయలసీమకు నీటి తరలింపు జరుగుతోందని ఆరోపణలు వస్తున్నా మరోవైపు తెలంగాణ రైతుల పంటలకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తోందని ప్రశ్నించారు. శుక్రవారం గరిడేపల్లి మండల కేంద్రంలో విలేకరులతో హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు లేక బోర్లు బావులు ఎండిపోయి రైతులు తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటున్నారని తెలిపారు. సాగర్ ఎడమ కాలువకు వెంటనే నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపాలని డిమాండ్ చేశారు.అక్కడికి నీళ్లు ఇక్కడికి కన్నీళ్లు ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. ఎడమ కాలువ కింద ఉన్న తెలంగాణ రైతుల పరిస్థితిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం లేదని విమర్శించారు. నీటి విడుదల ఆలస్యమైతే ఇప్పటికే నాట్లు వేసిన పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని అప్పులు చేసి పెట్టుబడులు పెట్టిన రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందన్నారు.కాలువకు విడతల వారీగా నీటిని విడుదల చేసి చెరువులను నింపితే భూగర్భ జలాలు పెరగడంతో పాటు తాగునీరు పశువుల నీటి సమస్యలు కూడా కొంతవరకు తీరుతాయని పేర్కొన్నారు. రైతుల సమస్యను రాజకీయ కోణంలో కాకుండా అత్యవసర సమస్యగా పరిగణించి ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయకపోతే రైతాంగంతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు కడియం స్వప్న వెంకటరెడ్డి, పెండెం వీరయ్య గౌడ్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి మన్సూర్ అలీ, పెండెం ధనయగౌడ్, వెంకటరాముడు గౌడ్, అమరగాని వెంకటేశ్వర్లు గౌడ్, ప్రధాని సైదులు ముదిరాజ్, శేషిరెడ్డి, రాజ్ మహమ్మద్, గోపాల్, మామిడి కాశయ్య, అంజయ్య, రెబ్బ శివ, వేణు, పిట్ట నర్సయ్య, చిట్యాల లింగయ్య, పెండెం శ్రీను, పెండెం వినోద్, పెండెం శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## అదామా వారి డొమాగో కలుపు నివారిణి

హుజూర్ నగర్ రూరల్, ఆగస్టు14 (జనంసాక్షి): మండలంలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన రైతు వేముల నాగరాజు వ్యవసాయ క్షేత్రంలో అదామా కంపెనీకి చెందిన డొమాగో నూతన కలుపు మందును వినియోగించిన రైతు పొలంలో శుక్రవారం పర్యటించటం జరిగిందని అదామా కంపెనీ ప్రతినిధి త్రిలోచన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదామా కంపెనీకి చెందిన కలుపును నివారించడానికి డొమాగో ని 500ఎంఎల్ ఎకరానికి ఆఖరి దుక్కి చేసిన 3 రోజుల లోపు వాడుకోవాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు రైతు పొలంలో ఏర్పాటుచేసిన డోమాగో ఫీల్డ్ మీటింగ్ లో రైతు వేముల నాగరాజు మాట్లాడుతూ దాదాపు అన్ని రకాల కలుపులు నివారణ జరిగిందని, రైతు కూడా ఇప్పటివరకు డొమాగో కలుపు మందు వాడి 30 రోజులు అవుతుందని కలుపు ఏమీ లేనందువల్ల వేరే కలుపు మందులు వాడాల్సిన అవసరం రాలేదని రైతు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ శ్రీనాథ్ రెడ్డి, టెరిటరీ మేనేజర్ కిరణ్, డీలర్లు, సబ్ డీలర్లు, టీం సభ్యులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గుండాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



గరిడేపల్లి, ఆగస్టు 14 (జనంసాక్షి): శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ గుండాలమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు అలంకరణ సహస్రనామార్చన కుంకుమ పూజ నీరాజనం మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారులు రెంటాల సతీష్ శర్మ అఖిల్ శర్మ మహిళా భక్తులు దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కోదండరామాపురం ఎంపీపీఎస్‌లో యూనిఫాంలు పంపిణీ




గరిడేపల్లి, ఆగస్టు 14 (జనంసాక్షి): కోదండ రామాపురం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం యూనిఫాంలు బుట్లను గ్రామ సర్పంచ్ మచ్చ ముత్తమ్మ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెన్న శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామ కార్యదర్శి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


## అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు దుస్తుల పంపిణీ



కోదాడ టౌన్ ఆగస్టు 14 ( జనంసాక్షి ); గుడిబండ గ్రామంలో గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య ఆధ్వర్యంలో గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు ప్రభుత్వం అందించిన దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మందుల నాగయ్య మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారు లకు, గర్భిణీలు మరియు బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికా హారాన్ని, మెనూను సక్రమంగా అందించాలని సూచించారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా చిన్నారులు ఆరోగ్యంగా ఎదిగి, మంచి జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఎస్కే.నసీమ,పులి జానమ్మ,పులి నాగమణి, కాలితిరుప్పు హేమలత, అంగన్‌వాడీ ఆయా నాగారపు మరియమ్మ,చిన్నారుల తల్లులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాలో పెరుగుతున్న గంజాయి కేసులు

- పోలీసుల వరుస దాడులు.. అయినా ఆగని మత్తు దందా
- ఒకే నెలల్లో 15కుపైగా కేసులు నమోదు..
- కిలోల కొద్ది గంజాయి స్వాధీనం
- అంతర్రాష్ట్ర ముఠాలే ప్రధాన నిందితులు




బీబీనగర్ (జనంసాక్షి): యాదాద్రి భువనగిరి జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగం రోజురోజుకూ పెరుగుతున్నాయి. పోలీసులు వరుసగా దాడులు నిర్వహిస్తూ నిందితులను అరెస్ట్ చేస్తున్నప్పటికీ మత్తు దందా మాత్రం ఆగడం లేదు. ఒడిశా, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల నుంచి గంజాయి జిల్లాకు చేరుతుండటంతో యువత, విద్యార్థులు లక్ష్యంగా ఈ ముఠాల కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. జిల్లాలో ఈ ఏడాది ప్రారంభం నుంచి గంజాయి కేసులు వరుసగా నమోదవుతున్నాయి. భువనగిరి, చౌటుప్పల్, తుర్కపల్లి, రామన్నపేట, మోత్కూరు, వలిగొండ, యాదగిరిగుట్ట, బీబీనగర్ తదితర ప్రాంతాల్లో పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో భారీ మొత్తంలో గంజాయిని స్వాధీనం చేసుకుని పలువురిని అరెస్ట్ చేశారు. తాజాగా బీబీనగర్ మండలం కొండమడుగు లోని ఓల్డ్ ల్యాబ్ లో తయారు చేసిన 54 కోట్ల విలువైన మత్తుపదార్థాలను పోలీసులు పట్టుకున్నారు.

జూలై ఒకే నెలలో పోలీసులకు పట్టుబడ్డ గంజాయి కేసులలో భువనగిరి పరిధిలో 50 గ్రాముల డ్రై గంజా, 225 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుని తొమ్మిది మందిపై నాలుగు కేసులు నమోదు చేశారు. చౌటుప్పల్‌లో కంపెనీలో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల కూలీల వద్ద నుంచి గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. తుర్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కర్ణాటక నుంచి గంజాయి తెచ్చిన ఇద్దరిని అరెస్ట్ చేశారు. వారి నుండి 250 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకోగా , ఆలేరు పరిధిలో 150 గ్రాముల డ్రై గంజాయి, రామన్నపేటలో వాహన తనిఖీల్లో 120 కిలోల గంజాయి, తుర్కపల్లి మండలం మాదాపూర్ శివారులో 200 గ్రాముల గంజాయి, ఒక బైక్, నాలుగు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఫిబ్రవరిలో మోత్కూరు?గుండాల ప్రాంతాలకు చెందిన ఇద్దరి కారులో 200 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేశారు.

జనవరి 2026 నుంచి ఇప్పటివరకు జిల్లాలో 24 గంజాయి కేసులు నమోదు కాగా, 61 మందిని అరెస్ట్ చేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు. మొత్తం 446 కిలోలకుపైగా గంజాయి, 50 గ్రాముల డ్రై గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాల కదలికలపై పోలీసు విభాగం ప్రత్యేక నిఘా పెట్టింది పోలీస్ దాడుల్లో అత్యధికంగా వలస కార్మికులే గంజాయి కేసులో పట్టుబడుతున్నారు. 20 మందికి పైగా అంతర్రాష్ట్ర స్థానిక గంజాయి ముఠా సభ్యులను పోలీసులు అరెస్టు చేసి జైలుకు సైతం పంపారు. ప్రధానంగా జిల్లాలోని చౌటుప్పల్ ప్రాంతంలో వలస కార్మికులు ఎక్కువగా ఉండడం అంత రాష్ట్రాల నుంచి ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో అత్యధికంగా గంజాయి ఈ ప్రాంతంలోనే పట్టుబడుతుంది .

**పోలీసులకు చిక్కిన గంజాయి (గ్రాముల్లో)**

చౌటుప్పల్- 4,39,750
భువనగిరి మండలం- 4108,
తుర్కపల్లిలి 900
వలిగొండ- 636,
బీబీనగర్ -321
భువనగిరి టౌన్ - 225,
మోత్కూర్- 110
బొమ్మలరామారం - 08
రామన్నపేట - 120
మోట కొండూరు - 30
ఆలేరు - 150,
యాదగిరిగుట్ట -38,

# పాఠశాలను అందంగా తీర్చి దిద్దిన పూర్వ విద్యార్థులు








**రామన్నపేట, ఆగస్టు 14 (జనంసాక్షి):** రామన్నపేట ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులుతాము చదువుకున్న బడిని మర్చిపోకుండా, చదువుల తల్లిని గుర్తు చేసుకుంటూ ఆ పాఠశాలను అందంగా తీర్చిదిద్దారు.రామన్నపేట నడిబొడ్డున కల కోల్పోయి ఉన్న పాఠశాల భవనానికి రూపురేఖలు మార్చారు. 1974-1976 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఇటీవల గోల్డెన్ జూబ్లీ వేడుకలను జరుపుకొని చదువు సంధ్యలు నేర్పిన పాఠశాలను బాగు చేయాలని నిర్ణయించారు. వీరిలో భాగంగా రామన్నపేటకు చెందిన బట్టె ఈశ్వర్ సొంత ఖర్చుతో పాఠశాల భవనానికి అందమైన రంగులు వేయించాడు. విరిగిపోయిన కిటికీలను బాగు చేయించాడు. అలాగే సోదరుడైన బట్టె లక్ష్మణ్ కూడా తన వంతు సాయం చేస్తామని ముందుకు వచ్చాడు.ఈ పాఠశాలకు బోర్డు ఉంటే ఎంతో అందంగా ఉంటుందని భావించి కొత్త బోర్డు ను తయారు చేయించాడు. ఇంకేముంది స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఈ పాఠశాల ఎంతో ముస్తాబై ఉంది.ఈ పాఠశాల అందమైన భవనంగా మారడానికి తోటి మిత్రులైన గోదాసు గోపాల్,ఆముద లక్ష్మణ్, ఆరె రమేష్,ఎండి అయూబ్,రహమాన్ కలిసి సహకారం అందించారు.గత నెల రోజుల నుండి సలహాలు సూచనలు అందజేస్తూ పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు అయ్యారు.ఏది ఏమైనా పూర్వ విద్యార్థులు తమకు విద్యా గ్రంధాన్ని అందించిన పాఠశాలను మరవకుండా బాగు చేసుకోవడం అందరికీ ఆదర్శం.

# హెచ్ పి ఎల్ క్రికెట్ కప్ ను కైవసం చేసుకున్న ఎన్ ఎస్ పి క్యాంప్ హై స్కూల్



**హుజూర్ నగర్, ఆగస్టు 14 (జనంసాక్షి):** విద్యార్థి దశలో క్రీడలు అత్యంత ముఖ్యమని, క్రీడల ద్వారానే చురుకుదనం, ప్రజ్ఞ, సంపూర్ణ మూర్తిమత్వం వికసిస్తుందని హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ లో మొట్టమొదటిసారిగా నిర్వహించిన క్రికెట్ ప్రీమియర్ లీగ్ విజేతలకు హెచ్ పి ఎల్ కప్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్ నగర్ పట్టణ, మండల స్థాయిలో యువ క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో క్రికెట్ కోచ్ ప్రవీణ్ కుమార్ చొరవతో వారం రోజులపాటు హెచ్ పి ఎల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో మొదటి బహుమతిని జడ్పీహెచ్ఎస్ ఎన్ఎస్పీ క్యాంప్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు గెలుపొంది టైటిల్ నెగ్గిన మొదటి టీం గా చరిత్ర సృష్టించారు. ద్వితీయ బహుమతిని గ్రీన్ వుడ్ స్కూల్ విద్యార్థులు దక్కించుకున్నారు. హుజూర్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన బహుమతులు ప్రధాన ఉత్సవంలో ఎన్ఎస్పి క్యాంప్ హైస్కూల్ విద్యార్థులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఆశా సతీష్, క్యాంప్ హై స్కూల్ హెడ్మాస్టర్ మహబూబ్ జాన్, క్రికెట్ కోచ్ దేవిశెట్టి రవి, వేముల శ్రీనివాస్ కె వి సత్యనారాయణ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సేవలకు గుర్తింపుగా విశిష్ట మహిళా రత్న సేవ పురస్కార అవార్డు ప్రధానం..



**కనగల్లు, ఆగస్టు 14 (జనం సాక్షి)** పెద్దకాకాని గ్రామంలో శ్రీశ్రీ తేజోత్సవం సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఫంక్షన్ హాల్ మహిళా రత్న సేవ పురస్కార అవార్డుల కార్యక్రమం శుక్రవారం జరిగింది. సామాజిక సేవకురాలు కంబాల శివ లీల అనాధలకు, అభాగ్యులకు, పేద విద్యార్థులకు చేస్తున్న సేవలను గుర్తించిన ట్రస్టు సభ్యులు శివలీలకు విశిష్ట సేవ మహిళా రత్న పురస్కార అవార్డును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోతుల సునీత, టీటీడీ ట్రస్టు బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవి, గాయత్రి, మేకల మోహన్రావు, శ్రీనివాసరావు మహేష్ రావు తదితరులున్నారు.



# వాహన తనిఖీల్లో 10 ద్విచక్ర వాహనాలు సీజ్ చేసిన ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి

**వలిగొండ, ఆగస్టు14( జనం సాక్షి )** మండల కేంద్రంలోని ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వాహన తనిఖీల్లో భాగంగా నంబర్ ప్లేట్లు లేని 10 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. అలాగే హెల్మెట్, ఇన్సూరెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వాహనదారులకు జరిమానాలు విధించారు.ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడంతో పాటు వాహనానికి సరైన నంబర్ ప్లేట్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఓపెన్ డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం






**రామన్నపేట, ఆగస్టు 14 (జనంసాక్షి):** రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అభ్యసన కేంద్రంలో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు కొనసాగుతున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాహత్ ఖానం, అధ్యయన కేంద్ర సమన్వయ అధికారి డాక్టర్ జె. చిన్న బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ లేదా దానికి సమానమైన ఓపెన్ ఇంటర్, ఐటీఐ, పాలిటెక్నిక్ కోర్సులు పూర్తి చేసిన వారు ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీలో చేరేందుకు అర్హులని వారు తెలిపారు.రెగ్యులర్గా కళాశాలకు హాజరు కాలేక చదువును మధ్యలో నిలిపివేసిన వారు, ఉద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులు, గృహిణులు తమ విద్యను కొనసాగించేందుకు ఇది ఒక చక్కటి అవకాశమని అన్నారు.అభ్యర్థులు 10వ తరగతి, ఇంటర్, ఇతర విద్యార్హత ధ్రువ పత్రాలతో యూనివర్సిటీ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకుని, రామన్నపేట డిగ్రీ కళాశాలలో ధ్రువపత్రాల పరిశీలన చేయించుకోవాలని, అనంతరం నిర్ణీత ఫీజును ఆన్లైన్లో చెల్లించి అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.అడ్మిషన్లకు చివరి తేదీ సెప్టెంబర్ 9 అని తెలిపారు. మరిన్ని వివరాలు లేదా సందేహాల కోసం అధ్యయన కేంద్ర సహాయకులు ఎస్. ఆంజనేయులు ? 7382929781 ను సంప్రదించాలని కోరారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థుల ప్రతిభ

## లీయోకేర్ ఫౌండేషన్ అధికారిక వెబ్సైట్ రూపకల్పన



**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 14 (జనంసాక్షి):** దేశ్ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థులు సాంకేతిక రంగంలో ప్రతిభ చాటారు. ప్రముఖ స్వచ్ఛంద సంస్థ లీయోకేర్ ఫౌండేషన్ కోసం అధికారిక వెబ్సైట్ను బీటెక్ సీఎస్ఈ మూడో సంవత్సరం విద్యార్థి బి. శ్రావణ్ కుమార్ గౌడ్, బీటెక్ ఏఐఎంఎల్ మూడో సంవత్సరం విద్యార్థి సి. హేమంత్ సాయి రూపొందించారు. విశ్వవిద్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో లీయోకేర్ ఫౌండేషన్ ఫౌండర్, సీఈఓ దుర్గా పద్మలత, యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు వెబ్సైట్ను ఆవిష్కరించారు. విద్యార్థుల ప్రతిభను వారు అభినందించారు. ప్రాజెక్టుకు అసిస్టెంట్ ప్రొఫెసర్ సామ రంజిత్ కుమార్, టీఏ కె. ప్రణవ్ రెడ్డి మెంటార్లుగా వ్యవహరించారు. విద్యార్థులు, మెంటార్లను శాలువాలు, జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలతో సన్మానించారు.

# ప్రజా యుద్ధనౌక గద్దర్ డాక్యుమెంటరీ పోస్టర్ ఆవిష్కరణ




**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 14 (జనం సాక్షి):** తెలంగాణ విప్లవ గాయకుడు, ప్రజా కవి గద్దర్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందుతున్న 'ప్రజా యుద్ధనౌక గద్దర్' డాక్యుమెంటరీ చిత్రం పోస్టర్ను శుక్రవారం గద్దర్ నివాసంలో ఆయన సతీమణి విమలమ్మ, కుమార్తె, రాష్ట్ర సాహితీ సంఘం చైర్మన్ వెన్నెల ఆవిష్కరించారు. భూదాన్ పోచంపల్లికి చెందిన ప్రముఖ దర్శకుడు, గద్దర్ అవార్డు గ్రహీత బడుగు విజయ్ దర్శకత్వంలో, విమల్ క్రియేషన్స్ బ్యానర్పై తడక రమేష్ నిర్మాణ సారథ్యంలో ఈ డాక్యుమెంటరీ రూపొందుతోంది. ఈ సందర్భంగా దర్శక నిర్మాతలు మాట్లాడుతూ ప్రజా జీవితమే ఊపిరిగా జీవించిన గద్దర్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఆయన జీవితం, ప్రజా ఉద్యమాల్లో చేసిన పోరాటాన్ని భావితరాలకు అందించేందుకు ఈ డాక్యుమెంటరీని నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ చిత్రానికి సహ నిర్మాతగా గుంటి నాగేష్, సంగీత దర్శకుడిగా మార్కు ప్రశాంత్, ఎడిటర్, విజువల్స్గా రాజు చెన్నూరు పనిచేస్తున్నారు. త్వరలోనే చిత్ర నిర్మాణాన్ని పూర్తి చేసి విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.

# పోచంపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వంగూరి పాండు

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 14 (జనంసాక్షి):** పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వంగూరి పాండు నియమితులయ్యారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సూచన మేరకు ప్రభుత్వ విప్, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య శుక్రవారం వంగూరి పాండుకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ నియామకానికి సహకరించిన మున్సిపల్ చైర్పర్సన్ తడక వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ కొయ్యడ రజినీ శ్రీనివాస్ గౌడ్, నాయకులు భారత లవకుమార్, కొట్టం కరుణాకర్ రెడ్డి, తడక రమేష్, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలకు వంగూరి పాండు కృతజ్ఞతలు తెలిపారు.



# అభివృద్ధే లక్ష్యంగా తుమ్మల ప్రయాణం

చేసిన ఘనత మంత్రి తుమ్మలకే దక్కుతుందని అన్నారు. తాగు, సాగునీరు అందించి అపర భగీరథుడిగా నిలిచారని పేర్కొన్నారు. రోడ్లు, కాలువలు, గ్రామాల అనుసంధాన రహదారులు ఏర్పాటు చేసి రఘునాథపాలెం మండలాన్ని జిల్లాలోనే అగ్రగామిగా నిలిపారని వివరించారు.మాజీ ఉపమేయర్ ఫాతిమా జోహార్ మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి పొందేలా స్త్రీ శక్తి క్యాంటీన్లు, జిరాక్స్ కేంద్రాలు, వ్యాపార కేంద్రాలు, కుట్టు యంత్రాలు, సౌందర్య కేంద్రాలు, ఆర్టీసీ బస్సుల నిర్వహణ వంటి అనేక రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు.అభివృద్ధి పనులకు భారీగా నిధులుకాంగ్రెస్ నేతలు వెల్లడించిన వివరాల ప్రకారం రఘునాథపాలెం మండలంలోని మంచుకొండ ఎత్తిపోతల పథకానికి రూ.66.33 కోట్లు, తాగునీటి కోసం రూ.1 కోటి, రహదారులు, భవనాలకు రూ.36 కోట్లు ఇప్పటికే మంజూరు చేసి ఖర్చు చేసినట్లు తెలిపారు.ఖమ్మం నగరానికి పట్టణ మౌలిక వసతుల నిధుల ద్వారా రూ.100 కోట్లు, 2025?26 సంవత్సరానికి రూ.59 కోట్లు, ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా రూ.10 కోట్లు, రహదారులు, భవనాలకు రూ.66 కోట్లు, సమీకృత నివాస పాఠశాలకు రూ.250 కోట్లు, సమీకృత మార్కెట్‌కు రూ.155.30 కోట్లు, ఎల్ఆర్ఎస్ నిధులు రూ.5 కోట్లు, సుడా నిధులు రూ.25 కోట్లు, భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థకు రూ.249 కోట్లు, తాగునీటి పథకానికి రూ.230 కోట్లు, వెలుగుమట్ల పట్టణ ఉద్యా నవనానికి రూ.5 కోట్లు, ఖిలా రోప్‌వేకు రూ.39 కోట్లు, వైద్య కళాశాల నిర్మాణానికి రూ.130 కోట్లు, మున్నేరు రక్షణ గోడకు రూ.300 కోట్లు, కేబుల్ వంతెనకు రూ.180 కోట్లు, పట్టణ మౌలిక వసతుల నిధుల రహదారులకు రూ.59 కోట్లు, తాగునీటికి రూ.200 కోట్లు, పంచాయతీరాజ్ సీఆర్ఆర్ రహదారులకు రూ.56 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లకు రూ.175 కోట్లు, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.10.50 కోట్లు, ఎల్‌ఓసీ మంజూరుకు రూ.4.13 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. వీటితో పాటు తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయం, ఇస్కాన్ ఆలయం, స్వామి నారాయణ పాఠశాల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. మొత్తంగా గత రెండున్నరేళ్లలో సుమారు రూ.3,032 కోట్లతో ఖమ్మం నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు కాంగ్రెస్ నేతలు వెల్లడించారు.ఈ సమావేశంలో రఘునాథపాలెం మండల అధ్యక్షుడు దేవ్‌సింగ్, మాజీ సుడా డైరెక్టర్ ముక్తార్, అర్బన్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి అజీమ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం

## ప్రతి ఒక్క కుటుంబానికి ప్రభుత్వ పథకాలు వచ్చేలా కృషి చేస్తాను

## సర్పంచ్ ఇంద్రాల అంజయ్య

**ఆత్మకూర్ (ఎం) జనం సాక్షి ఆగస్టు (14)**

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు రాయిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం రోజున మార్నింగ్ వాకింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను, పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్, ఉచిత విద్యుత్, రైతు సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు.ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిరంతరం కృషి చేస్తామని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయిపల్లి గ్రామ సర్పంచ్ ఇంద్రాల అంజయ్య ముద్దసాని సిద్దులు మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దు

## డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు శానగొండ రాము

**రామన్నపేట, ఆగస్టు 14 (జనంసాక్షి):**



యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా, తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు శానగొండ రాము పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కొమ్మాయిగూడెం గ్రామంలో నిర్వహించిన డివైఎఫ్ఐ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నేటి సమాజంలో యువతను మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలు తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్య, ఉపాధి, క్రీడలు, సామాజిక సేవల వైపు అడుగులు వేయాలని సూచించారు.యువత ఎదుర్కొంటున్న ఉపాధి, విద్య, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి తదితర సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని ఆయన కోరారు. యువత సమస్యలపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు క్రీడా మైదానాలు, యువజన కేంద్రాలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.యువతే దేశ భవిష్యత్తు అని, సమాజ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, యువజన సమస్యల పరిష్కారం కోసం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మరిన్ని ఉద్యమాలు చేపడతామని తెలిపారు.

# శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్ నీటిని విడుదల చేయాలి

## మాజీ డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి

**నేరేడుచర్ల ఆగస్టు 14 (జనంసాక్షి) :**



శ్రీశైలం నుండి పోతిరెడ్డిపాడు మార్గం ద్వారా రాయలసీమకు నీటి తరలింపు జరుగుతోందని ఆరోపణలు వస్తున్న మరోవైపు తెలంగాణ రైతుల పంటలకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ డిసిసిబి డైరెక్టర్ మున్సిపల్ కౌన్సిలర్ దొండపాటి అప్పిరెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎలినో ప్రభావంతో నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వం స్పందించకపోవడం పై మౌనం ఏంటి అని. ఆంధ్ర ప్రభుత్వం జల దోపిడీని అరికట్టాలన్నారు. పోతిరెడ్డిపాడు ద్వారా నీటి తరలింపు పై తెలంగాణ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని, కృష్ణా జలాల విషయంలో తెలంగాణ హక్కులను కాపాడడంలో ఈ ప్రభుత్వం విఫలమవుతుందని విమర్శించారుపరిపాలన సక్రమంగా చేయకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు, మాజీ ఎంపీపీ చెన్న బోయిన సైదులు మాజీ మార్కెట్ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, బిఆర్ఎస్ చిత్తలూరి సైదులు, యల్లబోయిన లింగయ్య,గుర్రం మార్కండేయ,ఇంజమూరి రాములు, బొడ్డుపల్లి సుందరయ్య, పిచ్చిరెడ్డి, హుస్సేన్, వస్కుల సుదర్శన్, ఇంజమూరి రాజేష్, భరత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రత్యేక దువా చేసిన ముస్లిం సోదరులు

**హుజూర్ నగర్, ఆగస్టు 14 (జనంసాక్షి):**

వర్షాలు సమృద్ధిగా కురవాలని పట్టణంలోని ఉస్మానియా మసీదులో ముస్లింల మత పెద్ద ముఫ్తీ మొహమ్మద్ గౌస్ ఉద్దీన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ప్రత్యేక దువా చేశారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లా దయతో ఈ సీజన్లో తెలంగాణలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, కృష్ణా?గోదావరి పరివాహక ప్రాంతాల్లో మంచి వర్షాలు పడి మన జలాశయాలు నిండాలని అందుకే తెలంగాణతో పాటు కృష్ణా, గోదావరి ఎగువ పరివాహక ప్రాంతాల్లో కూడా విస్తారంగా వర్షాలు కురిసి, నదులు పరవళ్లు తొక్కి, ప్రాజెక్టులు నిండాలని, రైతులు ఆనందంగా పంటలు సాగు చేసుకోవాలని ప్రార్థించారు.



రైతుల జీవితాల్లో ఆనందం, సుభిక్షం వెల్లివిరియాలి అని వేడుకుంటూ.. ప్రజలందరూ త్రాగు, సాగునీటికి ఎలాంటి కొరవ లేకుండా భగవంతుని దయతో మంచి వర్షాలు కురిసి ప్రజలు, రైతులు, రైతు కూలీలు సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఎండి.అజీజ్ పాషా, ఎస్.కె మన్సూర్ అలీ, జావిద్ భాయ్, సయ్యద్ అశ్రాఫ్ అలీ, మిల్లురహీం, ఖాజీ ఖయ్యూమ్, ఎండి లతీఫ్, ఎస్కే ఖాదర్ సాబ్, ఎండి,ఫర్వేజ్, ఎండ్.సోయల్, ఎస్ కే భాష, రఫీ, నాగుల్, అబ్బాసాలి, జానీ మియా, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ

## బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్

**హుజూర్ నగర్, ఆగస్టు 14 (జనంసాక్షి):**




ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపుమేరకు హుజూర్‌నగర్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా భారీ తిరంగా ర్యాలీ ని నిర్వహించామని హుజూర్ నగర్ బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తిరంగా ర్యాలీ లో పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పుర ప్రముఖులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, యువతతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని జాతీయ జెండాలను చేతబూని, దేశభక్తి నినాదాలతో దేశ సమైక్యత, అఖండత, జాతీయ స్ఫూర్తిని చాటిచెప్పారని తెలిపారు. అలాగే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపుతో నిర్వహిస్తున్న ×‘హర్ ఘర్ తిరంగా’× కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావన మరింత బలపడుతుందని, జాతీయ జెండా పట్ల గౌరవం పెంపొందుతుందని పేర్కొన్నారు. హుజూర్‌నగర్ ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని తిరంగా ర్యాలీని విజయవంతం చేయడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే విద్యార్థులందరూ కూడా ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకొని మంచి మార్గంలో ఆ లక్ష్యసాధనే ధ్యేయంగా కష్టపడాలని, ఇతర ఆకర్షణీయమైన చెడు అలవాట్లకు లొంగి తమ జీవితాలను ఆగం చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతలపూడి ఉమామహేశ్వరరావు, జిల్లా సీనియర్ నాయకులు కుందూరు కోటిరెడ్డి, లీగల్ సెల్ నాయకులు పిడమర్తి చంద్రయ్య, రూరల్ మండల అధ్యక్షుడు మాడుగుల లక్ష్మీనారాయణ, మఠంపల్లి మండల అధ్యక్షుడు వెంకట శివ, కంటు నాగరాజు, రాళ్లబండి రామారావు, సతి బలవంత్ సింగ్, సైదా నాయక్, కోటేశ్వరరావు తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో హర్ ఘూర్ తిరంగా ర్యాలీ..

**కనగల్లు, ఆగస్టు 14 (జనం సాక్షి)**

ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు హర్ ఘూ ర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో జాతీయ జెండాలతోర్యాలీ నిర్వహించి, జై జవాన్, జై కిసాన్, వందేమాతరం నినాదాలను చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పిండి పాపిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పులకరం బిక్షం, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు దాసరి వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు పి బిక్షం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నీలకంఠ వెంకన్న, పంతంగి సైదులు, ఎస్సీమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి తిరందాసు కనకయ్య, కిసాన్ మోర్చా జిల్లా సభ్యులు మాలే వెంకట్ రెడ్డి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు ఆదిమల్ల దేవేందర్, ముత్యాల మధు, కట్ట హరిబాబు, బొమ్మ కంటి లింగస్వామి, బొమ్మ పాల గణేష్, కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# పలు కీలక నిర్ణయాలు తీసుకున్న యాదగిరిగుట్ట దేవస్థానం గౌరవ ధర్మకర్తల మండలి

**యాదగిరిగుట్ట టెంపుల్ ఆగస్టు 14 (జనంసాక్షి)**
యాదగిరిగుట్ట దేవస్థానం (వైటిడి) గౌరవ ధర్మకర్తల మండలి రెండవ సమావేశం ప్రెసిడెన్షియల్ సమావేశ మందిరము నందు నిర్వహించబడింది. ఈ సమావేశంలో ధర్మకర్తల మండలి చైర్మన్ మరియు సభ్యులు పాల్గొన్నారు. మొత్తం 26 అంశాలను ఆమోదించారు. అదనంగా 5 టేబుల్ అజెండా అంశాలను కూడా ఆమోదించారు.

**సమావేశంలో ఆమోదించిన ముఖ్యమైన నిర్ణయాలు:**
దీక్షాపరుల మండపం: భక్తుల సౌకర్యార్థం కొండపైన పుష్కరిణి వద్ద సుమారు రూ.43.12 కోట్ల వ్యయంతో దీక్షాపరుల మండపం నిర్మించేందుకు ఆమోదం తెలిపారు.

**నిత్య కళ్యాణ మండపం:**
బాలాలయం స్థలంలో సుమారు రూ.9.87 కోట్ల వ్యయంతో నిత్య కళ్యాణ మండపం మరియు రాయిగిరి వద్ద ప్రస్తుత ఆర్చ్ స్థానములో భారీ ఆర్చ్ ను సుమారు రూ.3.16 కోట్ల వ్యయంతో నిర్మించేందుకు ఆమోదించారు. ఈ కళ్యాణ మండపాన్ని, భారీ ఆర్చ్ ను గౌరవ ధర్మకర్తల మండలి చైర్మన్ డా. ఎమ్.సత్యనారాయణ రెడ్డి గారు స్వంత ఖర్చులతో నిర్మించేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు.

**వేద పాఠశాల, విశ్వవిద్యాలయం, మోడల్ గోశాల:**
దేవస్థానం పరిసర ప్రాంతంలో వేద పాఠశాల, విశ్వవిద్యాలయం మరియు 40 ఎకరాలలో మోడల్ గోశాల ఏర్పాటు చేయడానికి ఆమోదం తెలిపారు.
అన్నప్రసాదం విస్తరణ: భక్తుల సౌకర్యార్థం అన్నప్రసాదం స్వీకరించే భక్తుల సంఖ్యను ప్రస్తుత 1,500 మంది నుండి 2,000 మందికి పెంచేందుకు మరియు పరిశుభ్రత ప్రమాణాలతో అన్నప్రసాదాలను తయారు చేయడానికి అవసరమైన పరికరాలను రూ.18 లక్షలతో టెండరు ద్వారా కొనుగోలు చేయడానికి ఆమోదించారు.

**సాంకేతిక మరియు ఆన్లైన్ సేవలు:**
ప్రముఖ దేవాలయాలలో అమలులో ఉన్న విధానాలను అనుసరించి, ఈ దేవస్థానంలో కూడా టీసీఎస్ (౧అూ) సంస్థ సహకారంతో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఆన్లైన్ సేవలు, ఆన్లైన్ టికెట్ వ్యవస్థ తదితర సౌకర్యాలను అభివృద్ధి చేయడానికి ఆమోదించారు.

**విజన్-2047:**
విజన్-2047 లక్ష్యాలకు అనుగుణంగా దేవస్థానం అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టేందుకు వ్యూహ పత్రము తయారు చేయుటకు ఐఎస్బి వారిని నియమించుటకు ఆమోదము తెలిపియున్నారు.

**ప్రత్యేక సబ్కమిటీలు, కమిటీలు:**
దేవస్థానంలో ఆర్థిక క్రమశిక్షణ, పనుల నాణ్యత,కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత మరియు దేవస్థాన ఆస్తుల సమర్థవంతమైన నిర్వహణ కోసం గౌరవ ధర్మకర్తల మండలి సభ్యులతో ప్రత్యేక సబ్కమిటీలు, కమిటీలను ఏర్పాటు చేయడానికి ఆమోదించారు.
దేవస్థానముపై పడు ఆర్థిక భారము తగ్గించుటకు దేవస్థాన భవన సముదాయములపై, పార్కింగ్ స్థలములో 4 మెగా వాట్లతో సోలార్ గ్రిడ్ ఏర్పాటు చేయుటకు ఆమోదించినారు.

**ప్రధాన కూడళ్లలో రాతి విగ్రహాలు:**
దేవస్థానం పరిసర ప్రాంతంలోని ప్రధాన కూడళ్లలో గరుడాళ్వార్, యాద ఋషి, శ్రీ రామానుజులు, ప్రహ్లాదుడు మరియు శ్రీ ఆంజనేయ స్వామి వారి రాతి విగ్రహాలను ఏర్పాటు చేయడానికి ఆమోదించారు.

**రెండవ కళ్యాణకట్ట:**
వయోవృద్ధులు, మహిళలు మరియు చిన్నపిల్లల సౌకర్యార్థంకొండకింద దేవస్థానం అద్దె గదుల సమీపంలో రెండవ కళ్యాణకట్టను రూ.9 లక్షలతో నిర్మించేందుకు ఆమోదించారు. ఈ నిర్మాణాన్ని గౌరవ ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ గుండా మల్లయ్య గారు స్వంత ఖర్చులతో చేపట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు.
డోనార్ మరియు పిలిగ్రిమ్ ఎమినిటి సెంటర్లు: భక్తుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, కొండపైన వేంచేపు మండపం పక్కన డోనార్ ఎమినిటి సెంటర్, అలాగే బస్టాండ్ ఉత్తర భాగంలో పిలిగ్రిమ్ ఎమినిటీ సెంటర్ ఏర్పాటు చేయడానికి ఆమోదించారు.




**ఎలక్ట్రానిక్ శంఖు చక్ర నామాల లైటింగ్:**
యాదగిరిగుట్ట పరిసర ప్రాంత ప్రజలకు, భక్తులకు స్పష్టంగా కనిపించే విధంగా గతంలో ఉన్న మాదిరిగా ఆలయ దక్షిణ భాగంలో ఎలక్ట్రానిక్ శంఖు చక్ర నామాలను లైటింగ్ ఏర్పాటు చేయడానికి ఆమోదించారు. ఈ లైటింగ్ వ్యవస్థను ధర్మకర్తల మండలి సభ్యులు కొణిదెల సురేఖ గారు స్వంత ఖర్చులతో ఏర్పాటు చేయడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు.

**సోలార్ ఫెన్సింగ్:**
కొండపైన విష్ణు పుష్కరిణి ప్రాంతాన్ని కోతుల నుండి రక్షించేందుకు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడానికి ఆమోదించారు. ఈ సోలార్ ఫెన్సింగ్ను ధర్మకర్తల మండలి సభ్యులు ఈశ్వరమ్మ యాదవ్ గారు స్వంత ఖర్చులతో ఏర్పాటు చేయడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు.

**మెట్ల మార్గంలో షెడ్:**
భక్తుల సౌకర్యార్థం కొండకింద నుండి కొండపైకి వచ్చే మెట్ల మార్గంలో దాతల సహకారంతో షెడ్ నిర్మాణం చేపట్టేందుకు సంబందించిన ఏం.ఓ.యు. ను ఆమోదించారు.ప్రోటోకాల్ పరిధిలో ప్రత్యేకంగా గుర్తింపు పొందిన ప్రముఖులు వ్యక్తిగతంగా ఆలయాన్ని సందర్శించినప్పుడు మాత్రమే ప్రోటోకాల్ దర్శనం ఏర్పాటు చేయబడుతుంది. ప్రముఖుల యొక్క సిఫారసు లేఖలు / ఫోన్ సందేశముల ఆధారంగా వాహనాలు కొండపైకి ప్రవేశానికి, దర్శనం పొందేందుకు నిర్దేశించిన టిక్కెట్లను పొందవలసి యుంటుంది. ఈ విధానం అందరికీ సమానమైన అవకాశాన్ని కల్పించడంతో పాటు, దర్శన వ్యవస్థలో పారదర్శకత, క్రమశిక్షణ మరియు నిబంధనలు అవసరమని బోర్డ్ భావించి తీర్మానించనైనది.

## ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే ఫోకస్

○ మున్సిపల్ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష
○ మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో అధికారులకు ఎమ్మెల్యే సూచన

**పి ఏ పల్లి, ఆగష్టు 14(జనం సాక్షి )**


మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హాజరై పట్టణ అభివృద్ధి పనులపై సమీక్షించారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు, పారిశుధ్యం, డంపింగ్ యార్డు, ఎస్టీపీ, వెట్వెల్స్, పార్కుల అభివృద్ధిపై చర్చించారు.ప్రజలకు మౌలిక వసతులు మెరుగ్గా అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించడంతో పాటు తాగునీరు, విద్యుత్, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.దేవరకొండ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే లక్ష్యమని బాలు నాయక్ తెలిపారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్, చైర్పర్సన్ పున్న శైలజ-వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, అధికారులు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటికి తాళం వేసి కూలీ పనికి వెళితే.. చోరీ!

**తుర్కపల్లి, ఆగష్టు 14: (జనం సాక్షి)**


తుర్కపల్లి మండలం ముల్కల్పల్లి గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి బంగారు ఆభరణాలు, నగదు అపహరించిన ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గుండెబోయిన లావణ్య తన ఇంటికి తాళం వేసి గురువారం ఉదయం 10 గంటలకు కూలీ పనికి వెళ్లారు. సాయంత్రం 7 గంటలకు ఇంటికి తిరిగి వచ్చి చూడగా బెడ్రూమ్లోని అల్మారాలో భద్రపరిచిన బంగారు ఆభరణాలు, నగదు కనిపించలేదు.ఇంటి ముందు షెల్ఫ్లో దాచిన తాళాలను ఉపయోగించి గుర్తుతెలియని వ్యక్తులు బెడ్రూమ్ తలుపు తెరిచి లోపలికి ప్రవేశించినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం అల్మారాను తెరిచి సుమారు 4½ తులాల బంగారు ఆభరణాలు, రూ.2 లక్షల నగదు అపహరించారు.బాధితురాలి ఫిర్యాదు మేరకు తుర్కపల్లి ఎస్ఐ శివకృష్ణ కేసు నమోదు చేసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీమ్, ఫింగర్ప్రింట్ నిపుణుల సహాయంతో ఆధారాలను సేకరిస్తున్నారు. నిందితులను గుర్తించి పట్టుకునేందుకు దర్యాప్తు కొనసాగుతోంది.ఈ సందర్భంగా ఎస్ఐ శివకృష్ణ మాట్లాడుతూ.. ప్రజలు ఇంటి తాళాలను సురక్షితమైన ప్రదేశంలో భద్రపరచుకోవాలని సూచించారు. నగదు, బంగారు ఆభరణాలు వంటి విలువైన వస్తువులను ఇంట్లో ఉంచే విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఇంటిని ఎక్కువసేపు వదిలి వెళ్లే సమయంలో ఇరుగుపొరుగు వారికి సమాచారం ఇవ్వాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## పోతిరెడ్డిపాడు నుండి అక్రమ నీటి తరలింపును అడ్డుకోవాలి

○ మాజీ జెడ్పిటిసి, హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు కొప్పుల సైదిరెడ్డి



హుజూర్నగర్, ఆగస్టు 14 (జనంసాక్షి) :
పోతిరెడ్డిపాడు నుండి కె ఆర్ ఎం బి అనుమతి లేకుండా ఏపీ ప్రభుత్వం అక్రమంగా నీటిని తరలిస్తుందని, తెలంగాణ ప్రభుత్వం వెంటనే అడ్డుకోవాలని మాజీ జెడ్పిటిసి, హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు కొప్పుల సైదిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం హుజూర్నగర్లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ కేఎల్ఎన్ రెడ్డి, పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ తో కలిసి ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ, మిగులు జలాల కోసం నిర్మించిన పోతిరెడ్డిపాడు నుండి ఇప్పుడు నికర జలాలను తరలిస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు కింద రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు."మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి క్షేత్ర పరిశీలనలో 8 వేల క్యూసెక్కులకు బదులు 4 రెట్లు ఎక్కువ నీరు తరలిస్తున్నట్లు తేలింది. ఇప్పటికే ఏపీ 50 టిఎంసి ల నీటిని అదనంగా వాడుకుంది. రేవంత్ రెడ్డి సర్కార్, చంద్రబాబు పాదాల చెంత తెలంగాణ రైతుల ప్రయోజనాలను తాకట్టు పెట్టింది" అని విమర్శించారు. పోతిరెడ్డిపాడు నుండి అక్రమ నీటి తరలింపును వెంటనే ఆపాలి. సాగర్ ఎడమ కాలువ కింద చెరువులు, కుంటలను నింపి తాగునీటి సమస్య పరిష్కరించాలి. ఇప్పటికైనా భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి శ్రీశైలం నుండి 40 టీఎంసీల నీటిని తీసుకుని సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు కింద రైతాంగానికి వారబంది పద్ధతిలో నీటిని విడుదల చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ గవిని లింగస్వామి, బిఆర్ఎస్ నాయకులు పచ్చిపాల ఉపేందర్, సారెడ్డి భాస్కర్ రెడ్డి, షేక్ అలీ, నలగొండ చంటి, ములకలపల్లి రాంబాబు, నగేష్ రాథోడ్, మాజీ సర్పంచ్ పల్లె నాగిరెడ్డి, కీత ధనమూర్తి, గల్లా సైదులు, రాంశెట్టి రాము, గువ్వల వీరన్న, మాజీ వైస్ ఎంపీపీ రెక్కల శంబిరెడ్డి, మల్లెపల్లి నరసింహారావు, శీలం నాగరాజు, వెంగళరావు, కుందూరు కోటిరెడ్డి, మునీర్, హుస్సేన్ మియా, నారాయణ, సాతులూరి వెంకటేశ్వర్లు, చెడపంగు వెంకటేశ్వర్లు, వెంకటయ్య, రహిమా, మౌలాలి, పెద్దారపు చిన శంకర్, నాగ సైదులు, బ్రహ్మారెడ్డి, సుందర్ రాము తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అథ్లెటిక్స్‌లో సత్తా చాటిన క్రీడాకారులు



**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు14 ( జనంసాక్షి):**
హనుమకొండలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని శ్రీనివాస కాలనీ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్‌లో శిక్షణ పొందుతున్న నందిని, అక్షిత, దివ్య, మాధవి ప్రతిభ కనబరిచి నాలుగు పతకాలు సాధించారు. వారికి అథ్లెటిక్స్ కోచ్ పి. నాగేంద్ర శిక్షణ అందించారు. పతకాలు సాధించిన క్రీడాకారులను కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కే. సుజాత అభినందించారు.క్రీడాకారులు భవిష్యత్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి జిల్లా పేరును నిలబెట్టాలని ఆకాంక్షించారు. క్రీడాకారుల అభివృద్ధికి అవసరమైన సదుపాయాలను మెరుగుపరుస్తామని, శ్రీనివాస కాలనీ గ్రౌండ్‌లో త్వరలో 200 మీటర్ల సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. కోచ్ నాగేంద్ర కృషిని కూడా అభినందించారు.



## వైద్యుల పై దాడులు చేస్తే సహించేది లేదు

### ఆస్తుల ధ్వంసానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలి

**ఖమ్మం, (జనంసాక్షి) :**
ఆసుపత్రి సిబ్బందిపై దాడి చేసి, ఆసుపత్రి ఆస్తులను ధ్వంసం చేసిన ఘటనను ఖమ్మం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. వైద్యులు, వైద్య సిబ్బందిపై దాడులకు పాల్పడేవారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆసుపత్రులు, వైద్యులు, వైద్య సిబ్బందికి తగిన భద్రత కల్పించాలని కోరింది. ఈ మేరకు ఖమ్మం జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్‌కు వినతిపత్రం సమర్పించింది. ఆసుపత్రి సిబ్బందిపై దాడి చేసి, ఆసుపత్రి ఆస్తులను ధ్వంసం చేసిన వ్యక్తులే తిరిగి అధికారులకు ఫిర్యాదు చేయడం పట్ల వైద్యుల సంఘం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఘటనకు సంబంధించిన వాస్తవాలను సమగ్రంగా పరిశీలించి, దాడి, ఆస్తుల ధ్వంసానికి పాల్పడిన వారిపై కూడా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరింది. మృతి చెందిన హేమశ్రీ కుటుంబ సభ్యులకు ఖమ్మం వైద్యుల సంఘం ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేసింది. కుటుంబ సభ్యుల బాధను గౌరవిస్తూ, ఏవైనా సందేహాలు లేదా ఫిర్యాదులు ఉంటే చట్టబద్ధమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలని సూచించింది. హింసకు పాల్పడటం, ఆసుపత్రుల ఆస్తులను ధ్వంసం చేయడం సమస్యకు పరిష్కారం కాదని పేర్కొంది.

**అర్హత లేని వైద్యులపై చర్యలు తీసుకోవాలి**

అర్హత లేని వ్యక్తులు వైద్య సేవలు అందించడాన్ని ఖమ్మం వైద్యుల సంఘం తీవ్రంగా ఖండించింది. ప్రజల ఆరోగ్యం, ప్రాణాలకు ప్రమాదం కలిగించే అనధికార వైద్య విధానాలపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ప్రజలకు నాణ్యమైన, నైతిక, శాస్త్రీయ ఆధారిత వైద్య సేవలు అందించేందుకు వైద్యుల సంఘం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపింది. అర్హత లేని వ్యక్తుల వైద్య సేవలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, చట్టబద్ధమైన పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేసింది.వైద్యులు, ప్రజల మధ్య పరస్పర విశ్వాసం, శాంతియుత వాతావరణం, భద్రతతో కూడిన వైద్య సేవలే తమ లక్ష్యమని ఖమ్మం వైద్యుల సంఘం పేర్కొంది.

## పూర్వ విద్యార్థి సేవాభావం

### తల్లి జ్ఞాపకార్థం పోడియం అందజేసిన కోమటిరెడ్డి అనిత

**చిట్యాల ఆగస్టు 14 (జనం సాక్షి):**




చిట్యాల మండలం పెద్దకాపర్తి జడ్.పీ.హెచ్.ఎస్. పెద్దకాపర్తి పాఠశాలకు పూర్వ విద్యార్థిని, 1985?86 బ్యాచ్‌కు చెందిన కోమటిరెడ్డి అనిత తన తల్లి కోమటిరెడ్డి లక్ష్మమ్మ జ్ఞాపకార్థం పోడియంను బహూకరించారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు తమ వంతు సహకారం అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీఠం శ్రీధర్ మాట్లాడుతూ, పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ విద్యాసంస్థను గుర్తు చేసుకుంటూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం స్ఫూర్తిదాయకమన్నారు. తల్లి జ్ఞాపకార్థం పాఠశాలకు పోడియం అందజేసిన కోమటిరెడ్డి అనితకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పాఠశాల అవసరాలను గుర్తించి ఉపయోగకరమైన సామగ్రిని అందించడం ద్వారా విద్యార్థులకు మరింత సౌకర్యం కలుగుతుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. పూర్వ విద్యార్థులు భవిష్యత్తులోనూ పాఠశాల అభివృద్ధికి సహకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి పొట్లపల్లి వెంకన్న, పాఠశాల ఎస్ఎంసీ మాజీ వైస్ చైర్మన్ నీలకంఠ నరేష్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పాల్గొని కోమటిరెడ్డి అనితను అభినందించారు.తల్లి జ్ఞాపకాన్ని పాఠశాల సేవతో ముడిపెట్టి, విద్యార్థులకు ఉపయోగపడేలా పోడియం అందజేయడం పట్ల పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## బాలల హక్కులపై అవగాహన

**వలిగొండ ,ఆగస్టు 14( జనం సాక్షి )**
మండలంలోని గోకారంలో ప్రభుత్వ పాఠశాలలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల హక్కులు, బాలల రక్షణ,బాల్యవివాహాలపై, ఫోక్సో చట్టం పై బాలలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ మత్స్యగిరి మాట్లాడుతూ పిల్లల పైన లైంగిక వేధింపులు జరిగినట్లయితే ఫోక్సో చట్టం క్రింద కేసులు నమోదు చేస్తారని, సమాజంలో ప్రస్తుతం పిల్లల పైన అత్యాచారాలు ఎక్కువ జరుగుతున్నాయని వాటికి శిక్షలు కఠినంగా ఉన్నాయని అన్నారు. బాలకార్మికులు మాదకద్రవ్యాలదుష్ప్రభావాలు,చెడు లక్షణాల వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్కోప్ సంస్థ ప్రతినిధి నరసింహ రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి రూపా రెడ్డి హత్య వివరాలు

### ఏమిటా హత్య - సీఎం రేవంత్ రెడ్డి ఆరా

**కొండమల్లేపల్లి, ఆగస్టు 14 (జనంసాక్షి):**



నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని నాగార్జున పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ రూపారెడ్డి (50) హత్య స్థానికంగా సంచలనం సృష్టించింది. ఆమె ఒంటరిగా ఉన్న సమయంలో దుండగులు ఇంట్లోకి చొరబడి 27 కత్తిపోట్లతో అత్యంత దారుణంగా హత్య చేశారు. ఈ ఉదంతంపై సమగ్ర దర్యాప్తు జరిపి తక్షణమే నిందితులను పట్టుకోవాలని దారుణ హత్యకు గురైన రూపా రెడ్డి బంధువులు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారని సమాచారం. ఆమెపై ఈ హత్యోదంతానికి దారి తీసిన పరిస్థితులపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీస్తున్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వ నిఘా వర్గాల నుంచి ఆయన సమాచారాన్ని కోరారు. నల్గొండ ఎస్పీ, సంబంధిత పోలీస్ అధికారులకు మహిళా విద్యావేత్త రూపా రెడ్డి హత్య కేసును అన్ని కోణాల్లో సమగ్ర విచారణ జరిపి నిందితులకు కఠిన శిక్ష పడేలా సమగ్ర దర్యాప్తును త్వరగా పూర్తిచేయాలని సిఎం ఆదేశించారని అంతర్గత సమాచారం.

## హల్ద్వాని ఘటన ప్రజాస్వామ్య విరుద్ధం..!

**◆జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి..**

**◆కాంగ్రెస్ కమిటీ, అర్బన్ జిల్లా కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ, సత్యాగ్రహం**

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో, ఆగస్టు 14 (జనంసాక్షి)**





ఏఐసీసీ ఆదేశాల మేరకు, టి పి సి సి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు హల్ద్వానీలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేపై జరిగిన అవమానకర చర్యను ఖండిస్తూ శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ, అర్బన్ కాంగ్రెస్ కమిటీ ల ఆధ్వర్యంలో ఖమ్మం నగరం లో భారీ నిరసన ర్యాలీ, సత్యాగ్రహం నిర్వహించారు. డిసిసి అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ అర్బన్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి ల సారథ్యంలో మాజీ శాసనసభ సభ్యుడు కొండబాల కోటేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా యస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, మాజీ డిప్యూటీ మేయర్ ముక్తార్ జోహేరా, మాజీ కార్పొరేటర్లు కమర్తపు మురళి ,కన్నం వైష్ణవి ప్రసన్న, పి ఏ సి ఎస్ చైర్మన్ రావూరి సాయిబాబు తదితరులతో కలిసి యాత్ర జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి ప్రారంభమై జెడ్పీ సెంటర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ గౌడ్ ,నాగండ్ల దీపక్ చౌదరి, మాజీ శాసనసభ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు లు మాట్లాడుతూ, "హల్ద్వానీలో కాంగ్రెస్ ర్యాలీ జరిగిన ప్రదేశంలో హిందూ మతవాద సంస్థలు గంగాజలంతో 'శుద్ధీకరణ' పేరుతో చేసిన చర్య అత్యంత హేయమైనది అని ఇది ప్రజాస్వామ్య విరుద్ధం అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ అధ్యక్షులు దళిత సామాజిక వర్గానికి చెందినవారు కావడం వల్లే ఈ వివక్ష చూపారని ఇది స్పష్టంగా తెలుస్తోంది అని ధ్వజమెత్తారు. ఇది బీజేపీ విభజన, విద్వేషపూరిత రాజకీయాలకు నిదర్శనం అని మండిపడ్డారు. భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వం, సౌభ్రాతృత్వం, మానవ గౌరవం వంటి విలువలకు ఇది పూర్తిగా వ్యతిరేకం అని అన్నారు. లక్షలాది మంది భారతీయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఈ చర్యను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది" అని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ రంగా జనార్దన్,జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు కిలారు అనిల్ కుమార్,ముక్తార్, కొట్టె రాజశేఖర్, పల్లపాటి కృష్ణ, అర్బన్ జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు కోసూరి ప్రసాద్, ఏలూరి శ్రీనివాస్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ,నగర కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు షేక్ అబ్బాస్ బేగ్,బాణాల లక్ష్మణ్,నాయకులు గద్దం వెంకటయ్య,కిలారు వెంకటరమణ, నాళం సతీష్, ఫరీద్ ఖాద్రి,దామా స్వరూప,లక్ష్మీ, సుగుణ,ప్రతిభారెడ్డి,నీలవేణి పీసీసీ, డిసిసి నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఐ ఎన్ టి యు సి, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, సేవాదళ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ, కిసాన్ సెల్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మధిరలో ఘనంగా తిరంగా యాత్ర..




మధిర, ఆగస్టు 14 (జనంసాక్షి) : భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు భారతదేశ ఔన్నత్యాన్ని, త్రివిధ దళాల శక్తిసామర్థ్యాలను, దేశ సంస్కృతి సంప్రదాయాలను తెలియజేసేలా వందే మాతరం నినాదంతో త్రివర్ణ పతాకాలను చేతబూని, గుండెల నిండా దేశభక్తిని నింపుకొని మధిర పట్టణంలో శుక్రవారం కొనసాగిన తిరంగా యాత్ర ప్రజలలో చైతన్యాన్ని నింపింది.బిజెపి మధిర మండల పట్టణ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ జాతీయ చైతన్య కార్యక్రమంలో మండల పట్టణ అధ్యక్షులు గద్దం శ్రీహరి చౌదరి, శివరాజు సుమంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణంలోని భరత్ ఈ టెక్నో స్కూల్, నారాయణ టెక్నో స్కూల్, జీవి అకాడమీ విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపకులు మేధావులతో పాటు నాయకులు ముఖ్య అతిథులుగా మందడపు సుబ్బారావు , ఎమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్థి పెరుమాళ్ళపల్లి విజయరాజు, బిజెపి జిల్లా కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరరావు, బిజెపి సర్ మధిర నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర కోఆర్డినేషన్ కమిటీ జాయింట్ కన్వీనర్ మర్సకట్ల స్వర్ణాకర్ బిజెపి జిల్లా నాయకులు చిలువేరు సాంబశివరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు గుండా చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా నాయకులు పాపట్ల రమేష్, దుద్దుకూరి కార్తీ క్ మండల పదాధికారు లు పెరుమాళ్ళపల్లి మోహన్ రావు, దొర్నాల రవీంద్ర గద్దం. భవాని, కనక పూడి రమేష్, గౌసుద్దీన్, బొడ్డు మాధవ సాయి యువ మోర్చా మండల నాయకులు మాదిరాజ్ సాయిరాం బిజెపి టౌన్ ప్రధాన కార్యదర్శి బియ్యవరపు రామకృష్ణ బీజేపీ నాయకులు పగడాల నాగేంద్రబాబు చక్రవర్తుల వరదరాజన్ బొడ్డు రామకృష్ణ నాగరాజు పది మల పింజారి కాజా మియా తదితరులు పాల్గొన్నారు.

## మొరంపల్లి బంజరలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

### దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటిన విద్యార్థులు..




బూర్గంపహాడ్ ఆగస్టు 14 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం మొరంపల్లి బంజర గ్రామ పంచాయతీలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. జడ్పీహెచ్ఎస్ పాఠశాల నుంచి బస్టాండ్ సెంటర్ వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు చేతుల్లో జాతీయ జెండాలను పట్టుకుని ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు.దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటుతూ విద్యార్థులు చేసిన నినాదాలు గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణాన్ని నెలకొల్పాయి. ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగురవేయాలనే సందేశాన్ని ప్రజలకు అందిస్తూ ర్యాలీ కొనసాగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ రావు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ఏనుగుల వెంకట్ రెడ్డి, ముసుకు శ్రీనివాస్ రెడ్డి, గాదె నర్సిరెడ్డి, భూక్యా దివ్య శ్రీ, బొల్లం సాయిశ్రీను, చుక్కపల్లి బాలాజీ, భూక్యా వెంకట్, ఎస్కే రహీమ్, బబ్బు రాయుడు, మేకల నరసింహారావు, ఇట్టే సందీప్, జువ్వజీ నరేష్ తదితరులు పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ మంత్రుల నివాసాలను ముట్టడిస్తాం : కాంపాటి పృథ్వీ




ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 14(జనంసాక్షి) గత రెండున్నర సంవత్సరాల కాలంగా విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్స్ , రియంబర్స్మెంట్ ఇవ్వకుండా కాలయాపన చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ మంత్రుల నివాసాలను ముట్టడిస్తాం అని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఖమ్మం పట్టణం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం జరిగిన పి డి యస్ యూ ముఖ్య కార్యకర్తల సమావేశం పి డి యస్ యూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి. లక్ష్మణ్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కాంపాటి పృథ్వీ ముఖ్య వక్తలుగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల చదువులకు పేదరికం ఆటంకం కాకూడదని రాజ్యాంగ హక్కుగా రియంబర్స్మెంట్ పథకాన్ని రూపొందించిన పాలకులు నేడు ఆ రాజ్యాంగ హక్కును నిర్వీర్యం చేస్తూ సంవత్సరాల తరబడి విద్యార్థులకు రియంబర్స్మెంట్ ఇవ్వకుండా విద్యార్థుల భవిష్యత్ చదువులకు ప్రభుత్వాలే ఆటంకంగా మారాయని అన్నారు. కాలయాపన కోసం కమిటీలు వేసి రెండు సంవత్సరాలు జాగ్రత్తగా వియంబర్స్మెంట్ ఇవ్వలేదని ఈ విషయంపై న్యాయస్థానాలు స్పందించి విద్యార్థుల అకౌంట్ ల లో స్కాలర్షిప్ తక్షణమే చేయాలని చెప్పినా ప్రభుత్వానికి ఏమాత్రం పట్టింపు లేకుండా రోజురోజుకు మరింత జాప్యం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం అనుసరించే ఈ విధానం మూలంగా ఇంజనీరింగ్, మెడిసిన్,ఫార్మసీ,డిగ్రీ ఇంటర్ విద్యార్థుల నుండి విద్యా సంస్థల యాజమాన్యాలు చదువులు పూర్తి అయినా సర్టిఫికెట్ ఇవ్వకుండా విద్యార్థులను వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆగస్టు 20 లోపు కోర్టు ఆదేశాలు ఉన్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థుల చదువుల కోసం రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 17న పి డి యస్ యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పి డి యస్ యూ ఉమ్మడి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో మంత్రాల నివాసాల ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో శశికిరణ్, తిమ్మిడి రఘు, యశ్వంత్, వెంకటేష్, సుశాంత్, త్రినాధ్,మనీష్ లో పాల్గొన్నారు.




## మారేళ్లపాడు పనులు పూర్తి చేయాలి

### తుమ్మలచెరువుకు నీళ్లు ఇవ్వాలి

అశ్వాపురం, ఆగస్టు 14 (జనంసాక్షి): మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను మూడేళ్లుగా పూర్తి చేయకపోగా, వైఫల్యానికి ప్రతిపక్షాలను బాధ్యులను చేయడం సరికాదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ విమర్శించారు. అశ్వాపురంలోని తెలంగాణ భవన్లో ఆయన మాట్లాడుతూ.. అధికారం, అధికారులు చేతిలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పనులు పూర్తి చేయాల్సిన బాధ్యత నుంచి తప్పించుకోలేదన్నారు. ఆగస్టు 15 నాటికి తుమ్మలచెరువుకు నీళ్లు అందిస్తామని చెప్పి ఇప్పటికీ పూర్తి చేయకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని అన్నారు. కేవలం రెండు ఎకరాల భూసేకరణకు నష్టపరిహారం చెల్లించలేకపోవడం పనుల జాప్యానికి నిదర్శనమన్నారు. మారేళ్లపాడు పనులు పూర్తి చేసి తుమ్మలచెరువుకు నీరు అందించకపోతే రైతులతో కలిసి పంప్హౌస్ ముట్టడి, భారీ రైతు మార్చ్ నిర్వహిస్తామని హెచ్చరించారు.

## కోడి పందాలు స్థావరంపై పోలీసులు దాడి

అశ్వారావుపేట ఆగస్టు 14 (జనంసాక్షి): అశ్వారావుపేట మండల పరిధిలోని గుమ్మడ వల్లి గ్రామంలో కోడిపందాలు నిర్వ హిస్తున్నారు అనే నమ్మదగిన సమాచారంతో అశ్వారావుపేట ఎస్సై యాయితి రాజ్ ఆధ్వర్యంలో కోడిపందాల స్థావరంపై పోలీసులు దాడి నిర్వహించారు.ఈ క్రమంలో పోలీసులు ఐదుగురు వ్యక్తులను, రెండు ద్విచక్ర వాహనాలను, గాయపడిన కోడిపుంజును, 2100 నగదును స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేశారు.ఈ క్రమంలో కొందరు వ్యక్తులు పరారీలో ఉండగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



## ఖరీఫ్ పంటలను గోదావరి జలాలతో కాపాడాలి

### నున్న నాగేశ్వరరావు

కల్లూరు ఆగస్టు 14(జనంసాక్షి) ఖరీఫ్లో సాగు చేసిన పంటలను గోదావరి జలాల ద్వారా వెంటనే కాపాడాలని సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న నాగేశ్వరరావుప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో సత్తుపల్లి డివిజన్ కమిటీ సమావేశం కమిటీ కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూమాది రైతు ప్రభుత్వం" అని ఎమ్మెల్యేలు, మంత్రులు గొప్పలు చెప్పుకుంటున్నారే తప్ప ఆచరణలో శూన్యంగా ఉందని ఆరోపించారు.-ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు గోదావరి జలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ ఆశతో రైతులు వరి సాగు చేశారు. కానీ ఇప్పుడు నీరు లేక పంటలు ఎండు ముఖం పడుతున్నాయిఅని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రైతులు ఎకరాకు 10 నుండి 20 వేల వరకు పెట్టుబడి పెట్టారు. పంట ఎండితే రైతులు తీవ్రంగా నష్టపోతారని గోదావరి జలాలు విడుదల చేసి రైతుల పంటలను కాపాడాలని కోరారు.ఎరువు కట్టల కోసం పెట్టిన యాప్ వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. యాప్లో ఎరువులు రిలీజ్ చేసిన 3–4 నిమిషాల్లోనే అయిపోతున్నాయి. రైతుకు ఎరువు దొరకడం లేదు. వెంటనే యాప్ను రద్దు చేసి సొసైటీల ద్వారా నేరుగా ఎరువులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రైతులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సిపిఎం గ్రామ కమిటీల నుండి డివిజన్ కమిటీల వరకు క్షేత్రస్థాయిలో ప్రజల ఇబ్బందులు గుర్తించి వాటి పరిష్కారం కోసం పోరాటం చేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి , జిల్లా కమిటీ సభ్యులు చలమాల విట్టల్ రావు డివిజన్ కార్యదర్శి వర్గం సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావు, మాదాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదరణను చూసి ఓర్వలేకనే మంత్రి పొంగిలేటిపై పాడి కౌశిక్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు





కల్లూరు ఆగస్టు 14(జనం సాక్షి) రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి రాష్ట్రవ్యాప్తంగా వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే మంత్రి పొంగులేటి పై బిఆర్ఎస్ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దురుసుగా మాట్లాడుతూ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడని కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్లడించారు. మంత్రి పొంగులేటి పై పాడి కౌశిక్ రెడ్డి చేసిన విమర్శలను అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కల్లూరు లో మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ నివాస గృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోట్రూ అర్జునరావు, మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్, ఏఎంసి చైర్మన్ భాగం నీరజాదేవి మాట్లాడారు. గత సార్వత్రిక ఎన్నికల సమయంలో పాడి కౌశిక్ రెడ్డి 'తాను, తన భార్యాపిల్లలు అందరం కలిసి సూసైడ్ చేసుకుంటాం' అని ప్రజలను బ్లాక్ మెయిల్ చేసి సానుభూతి ఓట్లు అడుక్కుని గెలిచిన చరిత్ర కౌశిక్ రెడ్డిది అని మండిపడ్డారు.అలాంటి వ్యక్తికి, ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని విమర్శించే అర్హత ఎక్కడిది అని ప్రశ్నించారు.ఇకనైనా నోరు అదుపులో పెట్టుకొని తీరు మార్చుకోవాలని హితవు పలికారు. కౌశిక్ రెడ్డి తన ప్రవర్తనను మార్చుకోకపోతే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పొంగులేటి అభిమానులు తగిన గుణపాఠ చెప్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, లక్కినేని కృష్ణ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి పట్టణ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, బొల్లం శంకర్, నోటి కృష్ణారెడ్డి నల్లగట్ల పుల్లయ్య యాస శ్రీకాంత్, షేక్ బాజీ భాయ్ , ఖమ్మంపాటి వీరస్వామి, కిష్టంశెట్టి ఏడు కొండలు కె.వి.ఆర్ చౌదరి బైర్ల కాంతారావు, శ్రీనాథ్,బొల్లం ఉపేందర్, కాంగ్రెస్ కార్యకర్తలు పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకుడు భగ్న అనారోగ్యంతో మృతి

**చంద్రుగొండ, ఆగస్టు 14 (జనంసాక్షి):**



మండలంలోని గానుగపాడు పంచాయతీ అన్నారంతండ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి ఇస్లావత్ భగ్న నాయక్ (80) అనారోగ్యంతో మృతి చెందారు.ఆయన మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. భగ్న నాయక్ గిరిజన లంబాడి సమాజానికి చెందిన ప్రముఖుడిగా, సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా సేవలందించారని తెలిపారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని సంతాపం వ్యక్తం చేశారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి నూతన దుస్తులు, శానిటరీ మెటీరియల్ పంపిణీ



**రామన్నపేట, ఆగస్టు 14 (జనంసాక్షి):** మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు పనిచేస్తున్న సిబ్బందికి శుక్రవారం సర్పంచ్ గర్దాస్ విక్రమ్ నూతన దుస్తులు, అవసరమైన శానిటరీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. సిబ్బంది విధులు నిర్వహించే సమయంలో రక్షణ, పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ నూతన దుస్తులు, గ్లౌజులు, మాస్కులు తదితర సానిటరీ సామగ్రిని అందజేసినట్లు తెలిపారు.

గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచేందుకు సిబ్బందితో పాటు ప్రజలు కూడా సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జయసుధ స్వామి,పంచాయతీ కార్యదర్శి వీసం నరేందర్, వార్డు సభ్యులు కంబాలపల్లి సత్తయ్య, రాధారపు మహేశ్,వరికుప్పల స్వామి, నాగలక్ష్మిరాజు ,కప్పల మంగమ్మ రాజు, పుట్టల లక్ష్మమ్మ ముత్యాలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంసిసి ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ జెర్సీల ఆవిష్కరణ

**చింతపల్లి, ఆగస్టు 14(జనంసాక్షి)**

ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంసిసి క్రికెట్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనే నాలుగు జట్ల జెర్సీలను కర్మన్‌ఘాట్ ధాన్యాంజనేయ స్వామి ఆలయ మాజీ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు స్నేహభావాన్ని, ఐక్యతను పెంపొందించేందుకు ఇలాంటి క్రీడా కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంసిసి క్రికెట్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మోర వెంకటరమణ, ఉపాధ్యక్షులు ఎండి. జాఫర్, ప్రధాన కార్యదర్శి గోవిందు ప్రసాద్, సహాయ కార్యదర్శి గోవిందు శివ, శ్రీ వెంకటేశ్వర స్టీల్స్ టీమ్ ఫ్రాంచైజ్ గునుకుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# వృద్ధాప్య పెన్షన్ కు అవకాశం కల్పించాలి

**వృద్ధాప్య పెన్షన్ తో పాటు అన్ని పెన్షన్లు కు ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు ఇస్తున్న డబ్బులకు రెట్టింపు ఇవ్వాలి**

**బి ఆర్ ఎస్ ముదిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రదర్శన మరియు ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన**

**ఖమ్మం, (జనంసాక్షి) :**



రాష్ట్ర ప్రభుత్వం కొత్త పెన్షన్లు మంజూరి కొరకు ఏడు రకాల పింఛన్ల దరఖాస్తు తో పాటు వృద్ధాప్య పెన్షన్ కు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉదయం ముదిగొండ బస్టాండ్ సెంటర్ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రదర్శన మరియు అనంతరం ధర్నా నిర్వహించారు వృద్ధాప్యంతో పాటు మిగతా పెన్షన్లుకు కూడా ఇచ్చే దానికంటే రెట్టింపు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీని నిలబెట్టుకోవాలని కార్యకర్తల నినాదాలు చేశారు ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం తరపున జూనియర్ అసిస్టెంట్ సు హ న కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా మండల తాసిల్దారు రవికుమార్ కూడా హాజరై ఒంటరి మహిళ దరఖాస్తు చేసుకునే క్రమంలో విధివిధానాలు వివరించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ రైతు సమన్వయ సమితి మాజీ కోఆర్డినేటర్ పోట్ల వెంకటప్రసాద్ మాజి మండల అధ్యక్ష కార్యదర్శులు వాచేపల్లి లక్ష్మారెడ్డి గడ్డం వెంకట్ గౌడు సీనియర్ నాయకులు బంకా మల్లయ్య మండల సమన్వయ కమిటీ సభ్యులు బత్తుల వెంకట్రావు నాయకత్వం వహించగా ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు పచ్చ సీతారామయ్య, పడిశాల భద్రయ్య, కనగాల వెంకటేశ్వర్లు ఏలూరి రమేష్ మరికంటి లాలయ్య ఆనందరావు రాజు మాలోజి గోవిందు ఎండి ఖాసీం బాబు వడ్డెల్లి కిరణ్ తాటికొండ ఉపేందర్ సామినేని నాగేశ్వరరావు షేక్ ఖాజా పొనుకుల కోటేష్ యాదవ్ కోటి అనంత రాములు బంక విజయ్ బివెంకటేష్ పయ్యావుల వెంకటేశ్వరరావు కొత్తపల్లి పద్మ నాగార్జున చెరుకుపల్లి బిక్షం మల్లేపల్లి శంకర్ బొడ్డు రాజీవ్ ఎం సంజీవరెడ్డి తదితర కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి మండల కమిటీ తరపున ధన్యవాదాలు ఈ సందర్భంగా కమిటీ తెలిపింది.

# నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**ఆర్ఎంపీ క్లినిక్‌లపై ఆరోగ్య శాఖ అధికారుల ఆకస్మిక తనిఖీలు**

**చంద్రుగొండ, ఆగస్టు 14 (జనంసాక్షి):**



చంద్రుగొండ మండలంలోని ఆర్ఎంపీ క్లినిక్‌లపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. డాక్టర్ రామ్‌దాస్, డాక్టర్ రాకేశ్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ తనిఖీల్లో క్లినిక్‌ల నిర్వహణ, వైద్య సేవలు, మందుల వినియోగంపై అధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆర్ఎంపీ వైద్యులు తమ అర్హతలకు మించి వైద్య సేవలు అందించరాదని అధికారులు స్పష్టం చేశారు. ముఖ్యంగా యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్స్ వంటి మందులను నిబంధనలకు విరుద్ధంగా వినియోగించరాదని సూచించారు. ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలిగించే విధంగా వైద్యం అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఎర్రుపాలెం కేజీబీవీ పాఠశాలను సందర్శించిన జి.సి.డి.వో

**ఎర్రుపాలెం, ఆగస్టు 14 (జనంసాక్షి):**



ఖమ్మం జిల్లా అధికారి జి.సి.డి.ఓ కేజీబీవీ పాఠశాలను గురువారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో రాత్రి భోజనాన్ని పరిశీలించి సక్రమంగా పడేస్తున్నారా లేదా అని విద్యార్థులకు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అలాగే పాఠశాలలో పలు సమస్యలపై ఎస్ ఓ సరితను వివరాలు అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో పరిసరాల పరిశుభ్రత విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత శానిటేషన్ పై సక్రమంగా నిర్వహించాలని అన్నారు.అలాగే ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి ఉత్తమ మార్కులు సాధించేలా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఇటీవల నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులు భవనాన్ని నాణ్యతతో త్వరలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్ పిచ్చిరెడ్డి కి సూచించారు.వర్షాకాలం కావడంతో సేజనని వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలనిఅన్నారు.అలాగే మరుగుదొడ్లు పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓ, సరిత, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు.



# ఖమ్మం జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కమిటీ ప్రకటన

**ఖమ్మం, (జనంసాక్షి) :**

ఖమ్మం జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కమిటీని ప్రకటించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రాంచందర్ రావు ఆదేశాల మేరకు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్ గౌడ్ సూచనలతో, ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు సహకారంతో, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు దొంతు జ్వాల నరసింహరావు సహకారంతో కమిటీని ఏర్పాటు చేసినట్లు ఓబీసీ మోర్చా ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రేఖ సత్యనారాయణ యాదవ్ తెలిపారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులందరికీ ఆయన అభినందనలు తెలిపారు. బీజేపీని ఖమ్మం జిల్లాలో మరింత బలోపేతం చేసేందుకు ఓబీసీ మోర్చా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని కోరారు.

ఖమ్మం జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీ విజయానికి ఓబీసీ మోర్చా టీమ్ కృషి చేయాలని జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ఆకాంక్షించారు. పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.

# మడుపల్లి పాఠశాలలో మాక్ పార్లమెంట్

**మధిర, ఆగస్టు 14 (జనంసాక్షి) :**

మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట నరసింహారావు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు జి రామచంద్ర రావు , శీలం శ్రీదేవి పర్యవేక్షణలో శుక్రవారం మాక్ పార్లమెంట్ నిర్వహించడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులే స్పీకర్, పాలకపక్ష పార్టీ ప్రతిపక్ష పార్టీ సభ్యులుగా తమ తమ పాత్రలను సమర్థవంతంగా పోషిస్తూ మాక్ పార్లమెంటు ఆద్యంతం అద్భుతంగా నిర్వహించారు. ఈ సమావేశంలో స్పీకర్, మొదటిగా ఎడ్యుకేషన్ మినిస్టర్, ట్రాన్స్పోర్ట్ మినిస్టర్లచే ప్రమాణస్వీకారం చేయించారు. ఉపాధ్యాయులు కూడా పాల్గొని క్వశ్చన్ అవర్ ను మరింత రసవంతంగా రక్తి కట్టించారు.

ఈ మాక్ పార్లమెంటులో స్పీకర్ గా ఎం. ప్రభాస్, రూలింగ్ పార్టీ ప్రధానమంత్రి , ఐటీ అండ్ ఫైనాన్స్ మినిస్టర్ గా వీరమణేశ్వర్, ఎడ్యుకేషన్ మినిస్టర్గా పి. వర్షిత, హెల్త్ మినిస్టర్ గా ఎం. శ్రీజ, ఉమెన్ సేఫ్టీ మినిస్టర్గా టి. కుసుమ, ఎన్విరాన్మెంటల్ మినిస్టర్గా డి. పవిత్ర, ట్రాన్స్పోర్ట్ మినిస్టర్గా ఎం. వైష్ణవి, ఇరిగేషన్ మినిస్టర్ గా వి. వినయ్, అగ్రికల్చర్ మినిస్టర్ గా జె. ఆకాష్, డిజాస్టర్ మేనేజ్మెంట్ వై. రిషి అలాగే అపోజిషన్ పార్టీ సభ్యులుగా వై. సునయన, వి. వర్షిత, కే. ఉషారాణి, కె. వినూత్న, కే. శ్రీలక్ష్మి, ఎన్. స్రవంతి, ఎం. సౌమ్య, వై. తరుణ్, పి. వెంకట సాయి, పూర్ణచంద్రరావు, సి.హెచ్. రామ్ తేజ్, చక్కగా వారి వారి పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ×పంగా శేషగిరిరావు× గారు కూడా క్వశ్చన్ అవర్లో పాల్గొన్నారు.



# ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే ఉపేక్షించేది లేదు : ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య







**బొమ్మలరామారం ఆగస్టు 14 (జనంసాక్షి)**
ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే ఉపేక్షించేది లేదని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం మండలంలో పలు కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య రంగపూర్ గ్రామ సమీపంలోని టైర్లతో ఆయిల్ తయారు చేసే కంపెనీపై ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆకస్మిక తనిఖీ చేశారు.కంపెనీలో భారీగా నిల్వ ఉన్న టైర్లను, అక్కడ పనిచేస్తున్న కార్మికుల పరిస్థితిని పరిశీలించారు.కనీస భద్రతా జాగ్రత్తలు లేకుండా కార్మికులు పనిచేస్తుండటంపై కంపెనీ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేసారు. కంపెనీల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి తెలుసుకున్నారు.కంపెనీ నిర్వహణకు సంబంధించిన అనుమతులు ఉన్నాయా? లేదా? అనే పూర్తి సమాచారాన్ని రెండు, మూడు రోజుల్లో అందించాలని అధికారులను ఆదేశించారు.

సరైన అనుమతులు లేకుండా కంపెనీ నిర్వహిస్తున్నట్లయితే కంపెనీ మూసివేసేందుకు చర్యలు చేపడతామని ప్రజలకు హామీ ఇచ్చారు. కంపెనీ వద్దనుండే కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు మరియు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతితో ఫోన్‌లో మాట్లాడి కంపెనీలపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశం జారీ చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఎలాంటి ఆలస్యం లేకుండా కంపెనీపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రజల ఆరోగ్యం, భద్రతకు ముప్పు కలిగించే పరిశ్రమల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.

**మండలంలోనీ హైదరాబాద్ డిఫెన్స్ అకాడమీ తిరంగా కార్యక్రమంలో బీర్ల**

రంగపూర్ గ్రామ సమీపంలోని హైదరాబాద్ డిఫెన్స్ అకాడమిలో నిర్వహించిన తిరంగా ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా అకాడమి విద్యార్థులు క్రమశిక్షణతో నిర్వహించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం విద్యార్థులు సైనిక శిక్షణలో భాగంగా నిర్వహించే వివిధ విన్యాసాలు, కవాతు, క్రమశిక్షణకు సంబంధించిన కార్యక్రమాలను ప్రదర్శించారు.ఆర్మీలో జవాన్లు శిక్షణ పొందే విధానాన్ని తలపించేలా విద్యార్థులు ఉత్సాహంగా, క్రమశిక్షణతో నిర్వహించిన విన్యాసాలు ఆకట్టుకున్నాయనీ,దేశ రక్షణ కోసం సైన్యంలో చేరాలనే లక్ష్యంతో విద్యార్థులు పొందుతున్న శిక్షణను బీర్ల ఆసక్తిగా పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువతలో క్రమశిక్షణ, దేశభక్తి, ఆత్మవిశ్వాసం పెంపొందిం చేం దుకు ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయవచ్చని అన్నారు. గ్రామంలో ఎక్కడైనా అనుమానాస్పద ఘటనలు జరిగినప్పుడు సీసీ కెమెరాల ద్వారా వివరాలను గుర్తించడం, బాధ్యులను గుర్తించడంలో పోలీసులకు ఎంతో సహాయపడుతుందని తెలిపారు. ప్రజలు కూడా మరింత భద్రతా భావంతో ఉండేందుకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అదేవిధంగా మహిళా సంఘం భవనం గ్రామంలోని మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళా సంఘాల సమావేశాలు, స్వయం సహాయక సంఘాల కార్యక్రమాలు, మహిళల ఆర్థిక సాధికారతకు సంబంధించిన శిక్షణా కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఈ భవనం ఉపయోగపడుతుందని అన్నారు. మహిళలు సంఘటితంగా ముందుకు సాగుతూ స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు.మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని బీర్ల అయిలయ్య సూచించారు. గ్రామాల్లో మహిళల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం వేదిక కన్వెన్షన్ హాల్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని జలాల్‌పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గుండ్ల సుధాకర్ దాతగా అందించిన షూస్‌ను ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సత్యనారాయణ, భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్ పైలెట్ పలువురు సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్యులు సమాజ సేవలో ముందుండాలి

## దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ

కొండమల్లేపల్లి, ఆగస్టు 14 (జనంసాక్షి):
ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు సంఘం సభ్యుల బలోపేతానికి కృషి చేస్తూ మరో పక్క సమాజ సేవలో సహితం ముందుండాలని దేవరకొండ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు పానుగంటి మల్లయ్య అన్నారు. శుక్రవారం స్థానిక వాసవీ మాత ఆలయంలో నూతనంగా ఎన్నికైన పట్టణ ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు ఊరె జనార్ధన్, ప్రధాన కార్యదర్శి దాచెపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి కొత్త వెంకటేశ్వర్లు, యుజన సంఘం అధ్యక్షుడు బూరుగు శివశంకర్, ప్రధాన కార్యదర్శి సముద్రాల అజయ్ కుమార్, కోశాధికారి కామిశెట్టి వంశీకృష్ణ, వనితా క్లబ్ అధ్యక్షురాలు సముద్రాల స్వప్న, ప్రధానకార్యదర్శి దొడ్డి రమ, కోశాధికారి వాస నీరజ, ఇతర కార్యవర్గ సభ్యులు, సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.
బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

# సూర్యాపేట డీసీసీ ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష

**సూర్యాపేట(జనంసాక్షి):**
ఉత్తరాఖండ్ హల్ద్వానీలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే బహిరంగ సభలో ప్రసంగించిన తర్వాత ఆ ప్రదేశంను శుద్ధి చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని సూర్యాపేట డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య ప్రశ్నించారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో గల మహాత్మాగాంధీ విగ్రహం వద్ద ఏఐసీసీ పిలుపు మేరకు సత్యాగ్రహ దీక్షను మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధితో పాటు కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఎన్నికల సమావేశంలో పాల్గొన్న అనంతరం ఆ ప్రాంతాన్ని శుద్ధి చేశారంటూ వచ్చిన ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు.ఒక దళిత నాయకుడు కార్యక్రమానికి హాజరైనందుకే ఆ ప్రాంతాన్ని అపవిత్రమైందని భావించడం దళితులను అవమానించడమేనని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.దళితులు, బడుగు బలహీన వర్గాలకు వ్యతిరేకంగా బీజేపీ వ్యవహరిస్తుందని అన్నారు.మల్లికార్జున ఖర్గే పేద కుటుంబంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగి ఏఐసీసీ అధ్యక్షుడి స్థాయికి చేరుకున్నారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ దళిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన పార్టీ అని పేర్కొన్నారు.దేశంలో అనేక సామాజిక సంస్కరణలు తీసుకొచ్చి అణగారిన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేసిందన్నారు.సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దళిత, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తోందని అన్నారు.రాజకీయ అభిప్రాయాలు భిన్నంగా ఉండొచ్చని, కానీ కులం, మతం పేరుతో ప్రజలను విభజించడం, వ్యక్తుల గౌరవాన్ని కించపరచడం సమర్థనీయం కాదన్నారు.బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను గమనించాలని కోరారు.రాబోయే ఎన్నికల్లో బీజేపీని ఓడించి రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరుస్తూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఏఐసీసీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో సత్యాగ్రహ దీక్షలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, మాజీ పట్టణ అధ్యక్షుడు అంజద్ ఆలీ, కౌన్సిలర్ గుణగంటి హేమ సతీష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలే ఆయుధం

## ఎస్ఐ కుమారస్వామి యాదవ్

- ముత్తిరెడ్డిగూడెంలో పోలీసుల ఆధ్వర్యంలో సీసీ కెమెరాలపై అవగాహన సదస్సు
- గ్రామస్తులకు దిశానిర్దేశం చేసిన ఎస్ఐ కుమారస్వామి యాదవ్ పాల్గొన్న సర్పంచ్ బాలరాజు గౌడ్, గ్రామస్తులు



**మోటకొండూరు, ఆగష్టు 14 (జనంసాక్షి):**
గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ఆవశ్యకతను వివరిస్తూ ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో శు క్రవారం సాయంత్రం పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్ఐ కుమారస్వామి యాదవ్ స్వయంగా పర్యవేక్షించి, గ్రామస్తులకు సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై దిశానిర్దేశం చేశారు. పెరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు.

**ఒక సీసీ కెమెరా.. వంద మంది పోలీసులతో సమానం...**

ఈ సదస్సులో ఎస్ఐ కుమారస్వామి యాదవ్ మాట్లాడుతూ.. "గ్రామంలో అవాంఛనీయ ఘటనలు, దొంగతనాలు జరగకుండా ముందుస్తుగా నివారించడంలో సీసీ కెమెరాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయి. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం. ఎవరైనా నేరానికి పాల్పడితే సీసీ ఫుటేజీ ఆధారంగా వారిని పట్టుకోవడం మాకు సులభం అవుతుంది" అని వివరించారు. గ్రామస్తులు, యువకులు ముందుకు వచ్చి కాలనీలు, వీధులు, ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చొరవ చూపాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే, గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు, అనుమానాస్పదంగా సంచరిస్తే ఉపేక్షించవద్దని, వెంటనే పోలీసులకు లేదా డయల్ 100 – 112 కు సమాచారం అందించి అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సూచించారు. ఎస్ఐ పిలుపు మేరకు గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు తమవంతు సహకారం అందిస్తామని గ్రామ సర్పంచ్ మరియు యువకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ కుమారస్వామి యాదవ్ తో పాటు గ్రామ సర్పంచ్ బుడిగె బాలరాజు గౌడ్, గ్రామస్తులు శశిధర్ రెడ్డి, అడేపు శ్రీను, గుర్రాల వెంకన్న, నేనేముంతల సంతోష్, ఎరుకలి ఉపేందర్, యువకులు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా "హర్ ఘర్ తిరంగా" ర్యాలీ

**రామన్నపేట, ఆగష్టు 14 (జనంసాక్షి):**
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రామన్నపేట పట్టణంలో "హర్ ఘర్ తిరంగా" ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ర్యాలీలో జూనియర్ కాలేజ్ , మదర్ తెరిసా హై స్కూల్, వివేకానందాస్ హై స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, లెక్చరర్స్, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నకిరేకంటి మొగులయ్య మాట్లాడుతూ.. ప్రజలందరిలో దేశభక్తితో పాటు చైతన్యాన్ని పెంపొందించడం కోసమే హర్ ఘర్ తిరంగా ర్యాలీ ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి కొరివి శంకర్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు కట్ట యాదయ్య మండల ప్రధాన కార్యదర్శులు జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్ బిజెపి సీనియర్ నాయకులు డోగుపర్తి సుభాష్, గోపగోని ధర్మరాజు, మధ్యలపురి ఐలయ్య, జల్లా లక్ష్మీనారాయణ సిరిపురం ఉపసర్పంచ్ మూడుదుడ్ల అనూష రమేష్ మండల ఉపాధ్యక్షులు బట్టే రమేష్, రేపాక లింగస్వామి, గన్నెబోయిన మధు బిజెపి నాయకులు సురివి హరిబాబు, రాపోలు రమేష్, సింగూ శంకర్ రెడ్డి, మచ్చ మహేష్, భైరబోయిన రమేష్, ఐలాపురం అశోక్, ఏనూతల సురేష్, పొట్టబత్తుల వెంకటేష్, చిన్నపాక స్వామి, అశోక్, వీరముల సత్యనారాయణ, గొరిగే గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పంట మార్పిడి కార్యక్రమాన్ని మరింత ముమ్మరం చేయాలి

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ప్రస్తుత వర్షపాత పరిస్థితులు, రాబోయే రోజులకు సంబంధించిన వాతావరణ అంచనాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో చేపట్టిన రైతులతో మాట పంట మార్పిడికి బాట ప్రత్యేక కార్యక్రమాన్ని మరింత ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో రాష్ట్రంలోని వర్షపాతం, భూగర్భ జలాల పరిస్థితి, పంటల సాగు మరియు పంట మార్పిడి పురోగతిపై సమగ్రంగా సమీక్షించారు. రాబోయే వారాల్లో, ముఖ్యంగా సెప్టెంబర్ నెలలో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో వ్యవసాయ, సాగునీటి వినియోగంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ నేపథ్యంలో సాగునీటి భరోసా లేని ప్రాంతాల్లో కొత్తగా వరి సాగు చేపట్టే విషయంలో రైతులు జాగ్రత్తగా నిర్ణయం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఒకటి రెండు రోజుల వర్షాలను మాత్రమే పరిగణనలోకి తీసుకోకుండా, పంట పూర్తయ్యే వరకు అవసరమైన నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని పంటను ఎంపిక చేసుకోవాలని సూచించారు.జిల్లాలో ఇప్పటికే రైతులతో మాట పంట మార్పిడికి బాట పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.ఇంకా విత్తనాలు వేయని రైతులను గుర్తించి, వ్యవసాయ శాఖ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది నేరుగా రైతుల వద్దకు వెళ్లి వారితో మాట్లాడుతున్నారని పేర్కొన్నారు.స్థానిక నేల స్వభావం, వర్షపాతం, భూగర్భ జలాల లభ్యత, పంట కాలపరిమితి తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని రైతులకు అనువైన ప్రత్యామ్నాయ పంటలపై వ్యవసాయ అధికారులు సలహాలు అందించాలని ఆదేశించారు.సాగునీటి భరోసా లేని ప్రాంతాల్లో పరిస్థితులకు అనుగుణంగా కంది, మినుము, పెసర, మొక్కజొన్న, వేరుశనగ, కూరగాయలు మరియు ఇతర తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను వ్యవసాయ, ఉద్యానవన శాఖల సాంకేతిక సలహా మేరకు చేపట్టాలని రైతులకు సూచించారు.

రాబోయే 7 నుంచి 10 రోజులు అత్యంత కీలకమైనవని పేర్కొన్నారు.ఇంకా సాగు చేపట్టని విస్తీర్ణం ఎక్కువగా ఉన్న గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వర్షాల కోసం ఎదురుచూస్తున్న ప్రతి రైతును అధికారులు వ్యక్తిగతంగా కలిసి పంట ఎంపికపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయడానికి ముందుకు వచ్చే రైతులకు అవసరమైన విత్తనాల లభ్యతతో పాటు సాంకేతిక సహకారం అందించేందుకు వ్యవసాయ శాఖ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.రైతు ప్రయోజనమే మన ప్రధాన లక్ష్యమని, ప్రస్తుతం ఎంత నీరు ఉందన్నది మాత్రమే కాకుండా, పంట పూర్తయ్యే వరకు ఎంత నీరు అందుబాటులో ఉంటుందో అంచనా వేసుకొని పంటను ఎంచుకోవాలన్నారు.సాగునీటి భరోసా లేని ప్రాంతాల్లో తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను చేపట్టాలన్నారు. రైతులకు అవసరమైన సాంకేతిక సహకారం అందించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిగా అండగా ఉంటుందని తెలిపారు.మండల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాల వారీగా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, ఇంకా సాగు ప్రారంభించని ప్రతి రైతుకు సరైన పంట సలహా అందేలా చూడాలని ఆదేశించారు.జిల్లాలోని రైతులు రైతులతో మాట పంట మార్పిడికి బాట కార్యక్రమానికి సహకరించి, ప్రస్తుత వర్షపాతం, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ అధికారుల సలహాతో సరైన పంటలను ఎంపిక చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.




## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**గరిడేపల్లి, ఆగస్టు14(జనం సాక్షి):**



విద్యుత్ షాక్ కు గురై ఓ వ్యక్తి మృతి చెందిన విషాద ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. మృతుడి భార్య రమాదేవి (35) తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం వెల్దండ గ్రామానికి చెందిన గోదాటి సైదులు (45) తండ్రి వెంకన్న కౌలుకు తీసుకున్న పొలంలో పచ్చిగడ్డి కోసేందుకు వెళ్లాడని గడ్డి కోస్తున్న సమయంలో విద్యుత్ మోటార్ కు సంబంధించిన వైరు కొడవలికి తగిలి తెగిపోవడంతో ఒక్కసారిగా విద్యుత్ ప్రవాహం ఏర్పడింది.దీంతో సైదులు కు తీవ్ర విద్యుత్ షాక్ తగిలి ఘటన స్థలంలోనే మృతి చెందినట్లు ఆమె తెలిపారు.సైదులు కౌలు వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు.వీరికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న సైదులు అకస్మాత్తుగా మృతి చెందడంతో భార్య, కుమార్తెలు కన్నీరు మున్నీరుగా విలపించారు. కుటుంబ సభ్యుల రోదనలతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పొలాల్లో విద్యుత్ మోటార్ల కు సంబంధించిన వైర్లు పరికరాల విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులు కోరారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## చండూరు పట్టణ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ..

చండూరు, ఆగస్టు 14 (జనంసాక్షి)

భారతదేశ స్వాతంత్ర్య స్ఫూర్తిని, జాతీయ సమైక్యతను చాటిచెప్పే ఉద్దేశంతో చండూరు మండల మరియు మున్సిపల్ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, భూతరాజు శ్రీహరి ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు.ఈ ర్యాలీలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత మరియు స్థానిక వివిధ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని చేతుల్లో జాతీయ జెండాలను పట్టుకొని దేశభక్తి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. పట్టణ ప్రధాన వీధుల గుండా సాగిన ర్యాలీ దేశభక్తి వాతావరణాన్ని నెలకొల్పింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానెల్ అధికార ప్రతినిధి బొమ్మరబోయిన రాజు ముదిరాజ్ మాట్లాడుతూ, జాతీయ జెండా మన దేశ గౌరవానికి, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బొబ్బల మురళి మనోహర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరేకంటి లింగస్వామి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, పేర్ల గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు తడకమల్ల అశ్విని శ్రీధర్, మాదగోని వెంకన్న గౌడ్, జిల్లా నాయకులు బోడ ఆంజనేయులు, రావిరాల శ్రీను,బొబ్బల శివ, సామ వెంకట్ రెడ్డి, దోటి కిరణ్, ప్రధాన కార్యదర్శులు పడసనబోయిన శ్రీను, ఆవుల అశోక్ యాదవ్, సోమ శంకర్, చేనేత సంఘం డైరెక్టర్లు చెరిపల్లి కృష్ణ, కోమటి ఓంకారం, నర్సింహ, కర్నాటి శ్రీను ఉపాధ్యక్షులు నలపరాజు యాదగిరి, మన్నెం ప్రవీణ్, చెనగాని శేఖర్,కార్యదర్శులు దాసరి శంకర్, ఇరిగి శివ, బీజేవైఎం జిల్లా నాయకులు వేముల పవన్,భూతరాజు వేణు బూత్ అధ్యక్షులు నిమ్మల వెంకన్న, పులకరం నాగరాజు, తరికంటి రాజు, భూతరాజు గణేష్, దోటి నవీన్,కార్యకర్తలు, యువత,మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

## చండూరులో బస్ షెల్టర్‌కు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి భూమిపూజ..

**చండూరు ఆగస్టు 14 (జనంసాక్షి)**



చండూరు పట్టణంలోని నీళ్ల ట్యాంక్ సెంటర్‌లో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించే బస్ షెల్టర్ నిర్మాణానికి శుక్రవారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, బస్ షెల్టర్ నిర్మాణంతో ప్రయాణికులకు నిరీక్షణ భారం తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

సూర్యాపేట (జనంసాక్షి):



జాజిరెడ్డిగూడెం మండలం కాసర్లపహాడ్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దిర్షనపు సందీప్,దిర్షనపు రమేష్ సోదరులు దుస్తులు పంపిణీ చేశారు.తమ తండ్రి దిర్షనపు నర్సయ్య జ్ఞాపకార్థం సుమారు రూ.20 వేల విలువైన టీషర్ట్స్,ప్యాంట్లను విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో దుస్తులు పంపిణీ చేసినట్లు తెలిపారు.విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంచాల లలితా రామ్మూర్తి,ఉప సర్పంచ్ బుష్పాక శ్రీనివాస్,వేముల బిక్షం,కూరాకుల యుగేందర్,కొంగర సంజీవ,వేముల రమేష్,అజారుద్దీన్,చెరుకు అల్లయ్య,సిరికొండ రవి,బొల్లం వీరమల్లు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ.వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయులు డబ్బేటి యాదగిరి,భూపతి శ్రీనివాస్,కోన పుష్పలత తదితరులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పరిశీలన

**సూర్యాపేట (జనంసాక్షి):**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి సూర్యాపేట జిల్లా పోలీసు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నూతన పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు ఏర్పాట్లు జరుగుతున్నాయి.శుక్రవారం వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె.నరసింహతో కలిసి పరిశీలించారు.స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో నిర్వహించే పోలీస్ కవాతు రిహార్సల్స్ ను పరిశీలించారు.వేడుకలకు వచ్చే పౌరులకు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులు ఆదేశించారు.ఈ వేడుకల్లో ప్రజలు, పౌరులు, అధికారులు, సిబ్బంది పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, ఆర్డిఓ వేణుమాధవ్, డిఈఓ అశోక్, మున్సిపల్ కమిషనర్ హనుమంతరెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



**ఘనంగా మంచికంటి లక్ష్మయ్య జన్మదిన వేడుకలు. చండూరు మండలం బోడంగిపర్తి గ్రామానికి చెందిన మంచికంటి ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ మంచికంటి లక్ష్మయ్య 78వ జన్మదిన వేడుకలు శుక్రవారం మంచికంటి గోపమ్మ స్మారక ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలో బోడంగిపర్తి గ్రామంలో ఓఅఒ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మంచికంటి వెంకటరమణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.**